# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 190 | ఆదివారం 06-07-2025 | పేజీలు : 12 | వెల-3


## క్వాంటమ్‌తో నవశకం



క్వాంటమ్ వ్యాలీతో సరికొత్త విప్లవానికి నాంది

క్వాంటమ్ పరిశ్రమను శాసించే దిశగా ఏపీ

వైద్య, సాంకేతిక రంగాల్లో చరిత్రాత్మక మార్పులు

ఈ టెక్నాలజీతో మారనున్న దేశ ముఖచిత్రం

## సీతక్కకు బెదిరింపు లేఖ.

మంత్రి సీతక్కకు బెదిరింపు లేఖపై తీవ్ర దుమారం

వారం క్రితం వైరల్ అయిన మావోయిస్టుల పేరిట లేఖ

తాజాగా తెరపైకి వచ్చిన మరో సంచలన లేఖ

ఆ లేఖ తాము రాయలేదని స్పష్టం చేసిన మావోయిస్టు పార్టీ





# అమరావతికి మరో 20,494 ఎకరాలు

భూసమీకరణకు ప్రభుత్వం నిర్ణయం

4 అంతర్జాతీయ కన్వెన్షన్ కేంద్రాలు

హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్‌కు ఆమోదం

ప్రభుత్వ ఆఫీసులు, ప్రైవేటు సంస్థలకు భూమి

రాజధాని పనులకు కృష్ణా నుంచి ఇసుక

అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు

చంద్రబాబు అధ్యక్షతన సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో 7 అంశాలకు ఆమోదం

రాజధాని అమరావతిలో 20,494 ఎకరాలను భూసమీకరణ ప్రక్రియ ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం నిర?యించింది. శనివారం ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి కీలక నిర?యాలు తీసుకున్నారు. మొత్తం ఏడు అంశాలకు ఆమోదం తెలిపారు. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కార్లపూడిలేమల్లే, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో భూసమీకరణ చేయాలని నిర?యించారు. మందడం, రాయపూడి, పిచుకులపాలెంలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీలోని దాదాపు 58

## చదువు కోసం కమిషనర్‌ను వేడుకున్న చిన్నారులు...

చలించిపోయిన మంత్రి నారా లోకేశ్



చదువు చెప్పించాలని కమిషనర్‌ను వేడుకున్న నెల్లూరు చిన్నారులు

వారి దీనస్థితిపై స్పందించిన మంత్రి నారా లోకేశ్

పిల్లల విద్యాభ్యాసానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

పేదరికాన్ని జయించే ఆయుధం చదువేనని వ్యాఖ్య

చిన్నారుల కలలు సాకారం చేసేందుకు అండగా ఉంటామని హామీ





# కీలక శాఖలో సెటిల్మెంట్లు, దందాలు..

మంత్రి నివాసమే ఆయన అడ్డా

కీలక శాఖలో సెటిల్మెంట్లు, దందాలు.. పోస్టింగ్‌లపై బేరసారాలు, వసూళ్లు

రూ.50 కోట్లతో డెస్క్ టాప్‌లకు 'టెండర్'.. నచ్చిన కంపెనీకే దక్కేలా పావులు

సంబంధిత అధికారికి 'పోస్టింగ్' ఆఫర్.. ఈ వ్యవహారంపై ఇప్పటికే 'నిఘా' నివేదిక

గోదావరి జిల్లాలకు చెందిన సూర్యాభాయ్ అక్కడ పెద్ద రింగ్ మాస్టర్. గతంలో ఒక సీనియర్ నేత అనుచరుడిగా ఉండేవాడు. తూర్పు గోదావరి జిల్లాలో పలు ఇసుక ర్యాంపులు తన నియంత్రణలోనే పెట్టుకున్నాడు. ఇసుక అక్రమ రవాణాలో రింగ్ మాస్టర్‌గా వ్యవహరిస్తూ... లారీలను అడ్డుకుంటే మిమ్మల్ని తొక్కించేస్తా అంటూ స్థానికుల్ని బెదిరించిన చరిత్ర అతనిది! అలాంటి వ్యక్తికి ప్రస్తుత ప్రభుత్వంలోని ఒక



# ఆత్మీయ భరోసా ఇంకెప్పుడు?

ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్న అర్హులు

- జిల్లాలో 19,082 మంది గుర్తింపు

ఈ వర్షాకాలానికి సంబంధించి పంటల సాగుకు భూమి కలిగిన ప్రతీ రైతుకు రాష్ట్రప్రభుత్వం రైతు భరోసా పేరిట ఎకరాకు ఆరువేల రూపాయల చొప్పున బ్యాంకు ఖాతాలకు పెట్టుబడి సాయం అందజేసింది. జిల్లాలో ఈ పథకం కింద 1.21 లక్షల మందికి పైగా రైతులు లబ్ధి పొందారు. దీంతో రైతులు పంటల సాగులో బిజీగా మారారు. మరో వైపు భూమి లేని నిరు పేదలకు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నా రు. అర్హుల జాబితా ఇప్పటికే రూపొందించినా ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన లేకపోవడంతో అర్హులు నిరాశ చెందుతున్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు...

కరపత్రాలతో ప్రజల్లోకి వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు



'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం జిల్లాలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ముఖాముఖి

కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలను వివరించిన మంత్రి

సూపర్ సిక్స్ హామీలను దాదాపుగా నెరవేర్చామని వెల్లడి


రాష్ట్రానికి పరిశ్రమలను తిరిగి తీసుకువస్తున్నామని స్పష్టీకరణ

**బొమ్మాళి చీఫ్ బ్యూరో జూలై 5** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రజల్లోకి వెళ్లారు. ప్రభుత్వం చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఆయన శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలంలోని చిన్న బమ్మిడి గ్రామంలో పర్యటించారు. ఈ సందరరేగా మంత్రి స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేసిన అభివ ృద్ధి పనులను ప్రజలకు వివరించారు.

## మంగళగిరి ఎయిమ్స్ లో ర్యాగింగ్... 13 మందిపై కఠిన చర్యలు

మంగళగిరి ఎయిమ్స్‌లో ర్యాగింగ్‌పై కఠిన చర్యలు

13 మంది సీనియర్ విద్యార్థులను దోషులుగా నిర్ధారణ



# అర్జెంటీనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ..

అర్జెంటీనా పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ

బ్యూనస్ ఎయిర్స్‌లో ప్రవాస భారతీయుల ఘన స్వాగతం

'మోదీ-మోదీ' నినాదాలతో హోరెత్తించిన హోటల్ ప్రాంగణం

57 ఏళ్ల తర్వాత అర్జెంటీనాకు వెళ్లిన భారత ప్రధాని



# అమరావతికి మరో 20,494 ఎకరాలు

ఎకరాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ఎఫ్‌పీని ఆహ్వానించేందుకు అనుమతించారు. అలాగే అమరావతిలో నిర్మించే ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్‌డీఏ చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. మందడంలో వివంతా, హిల్టన్ హోటల్స్, తుళ్లూరులో హయత్, లింగాయపాలెం నోవాటెల్ సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి రెండున్నర ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర?యం తీసుకున్నారు.

**ఇసుక డీసిల్టేషన్‌కు అనుమతి** రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు కృషా? నది నుంచి ఇసుకను డ్రెడ్జింగ్ చేసుకునేందుకు సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో అనుమతి మంజూరు చేశారు. ప్రస్తుతం రాజధానిలో రూ.49,040 కోట్ల విలువైన పనులు జరుగుతుండటంతో రానున్న రెండేళ్లలో వివిధ ప్రాజెక్టులకు 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని సీఆర్‌డీఏ అంచనా వేసింది. రాజధాని నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టింగ్ చేసుకునేందుకు అనుమతివ్వాలని జలవనరుల శాఖను కోరింది. రెండేళ్ల పాటు రాజధాని ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను తవ్వుకునేందుకు సమావేశంలో అనుమతించారు. ఇసుక డీసిల్టేషన్ ప్రక్రియకు రూ.286 కోట్ల మేర వ్యయం కానున్నట్లు అధికారులు తెలిపారు.

**వివిధ సంస్థలకు భూకేటాయింపులు** అమరావతి రాజధానిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రుల సబ్ కమిటీ తీసుకున్న నిర?యాలకు సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపారు. సీబీఐకు 2 ఎకరాలు, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు 2 ఎకరాలు, స్టేట్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు 5 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌కు 0.495 ఎకరాలు, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీకి 12 ఎకరాలు, ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీకి 12 ఎకరాలు కేటాయించేందుకు అంగీకరించారు. అలాగే ఆదాయ పన్ను శాఖకు 2 ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు 2 ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.40 ఎకరాలు, ఎస్‌బీఐకి 0.50 ఎకరాలు, కిమ్స్ ఆసుపత్రి, మెడికల్ కళాశాలలకు 25 ఎకరాలు, బీజేపీ కార్యాలయ నిర్మాణానికి 2 ఎకరాలు, బాసిల్ ఉడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు 4 ఎకరాలు కేటాయించేందుకు ఆమోదం తెలిపారు. గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అంబికా గ్రూప్‌లకు గతంలో కేటాయించిన 1.40 ఎకరాలను రద్దు చేస్తూ నిర?యం తీసుకున్నారు. మంగళగిరి సమీపంలో ఈ-15 రహదారిపై నాలుగు లేన్ల ఆర్‌ఓబీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.

**అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు** రాజధాని అమరావతిలో స్ఫూర్తి ప్రదాతల స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. వివిధ ప్రాంతాల్లో నిర్మించే ఎకో పార్కులకు మంచి పేర్లు పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త ప్రాజెక్టుల కోసం అధికారులు ఎలాంటి భేషజాలు లేకుండా ప్రయత్నాలు చేయాలని సూచించారు. అమరావతి రాజధాని రాష్ట్ర ప్రజల సెంటిమెంట్ అని, గతంలో రాష్ట్ర సచివాలయాన్ని రికార్డు సమయంలో నిర్మించామని, అదే స్ఫూర్తితో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అమరావతిలో ఎయిర్‌పోర్టు నిర్మాణం విషయంలో కేంద్రంతో సంప్రదింపులు చేయాలని అధికారులకు సూచించారు. రాజధానిలో నిర్మించతలపెట్టిన ఏ ప్రాజెక్టూ ఆలస్యం కాకుండా చూడాలన్నారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు అనుమతులను త్వరితగతిన ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సరిగా చేయని సంస్థలకు నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని, గడువులోగా పూర్తి చేసేలా నిర్దేశించాలని చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఆర్‌డీఏ ఏడీసీ, ఆర్థిక శాఖ, సీసీఎల్‌ఏకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి నారాయణ సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర?యాలను వెల్లడించారు.

**రాజధానికి భూములివ్వం** పొన్నెకల్లు గ్రామసభలో ఆందోళన రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చే ప్రసక్తే లేదని గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామ రైతులు తేల్చి చెప్పారు. శనివారం తాడికొండ మండలం గరికపాడు, పొన్నెకల్లు, నిడుముక్కల గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ రెండో దశకు సంబంధించి గ్రామ సభలను నిర్వహించారు. పొన్నెకల్లు గ్రామసభను రద్దు చేయాలని రైతులు ఆందోళనలు చేపట్టారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఆర్‌డీవో శ్రీనివాస్, ఇతర అధికారులు స్టేజ్‌పైకి రాగానే రైతులు ఒక్కసారిగా అక్కడికి వచ్చి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. రైతులు శాంతించకపోవడంతో తాత్కాలికంగా గ్రామసభను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

**క్యాన్సర్ బాధిత కార్యకర్తకు సీఎం వీడియో కాల్**
**చంద్రబాబును చూడాలన్న కోరిక మేరకు ఫోన్** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త కోరికను సీఎం చంద్రబాబు తీర్చారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం మోరంపూడి జంక్షన్‌కు చెందిన ఆకుల కృష? క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. కృష? తొలి నుంచీ టీడీపీ అభిమాని. చంద్రబాబు అంటే అమిత ఇష్టం.

తన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో చంద్రబాబుతో ఒక్కసారైనా మాట్లాడాలని కృష? కోరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న చంద్రబాబు శనివారం స్వయంగా కృష?కు వీడియో కాల్ చేసి మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాల ఆదుకుంటామని కృష? కుటుంబానికి భరోసా ఇచ్చారు. చంద్రబాబు ఫోన్ చేయడంపై కృష? సంతోషం వ్యక్తం చేశారు.

# సూర్యా భాయ్ దందా

కీలక మంత్రి ఆశ్రయమిచ్చారు. అతను తన పరిధిని గోదావరి జిల్లాలను దాటి అమరావతికి విస్తరించుకున్నాడు. ఎక్కువ సమయం మంత్రి ఇంట్లోనే ఉంటూ అమాత్యుడి ఆదాయం కోసమే పనిచేస్తుంటాడనే పేరుంది. ఆ శాఖకు సంబంధించిన బదిలీలు, సెటిల్మెంట్లను అతనే చూసుకుంటున్నాడు. ఇప్పుడు రూ.50 కోట్ల కొనుగోళ్ల ప్రాజెక్టు తాను చెప్పిన వాళ్లకే దక్కేలా చేసేందుకు సూర్యా భాయ్ రంగంలోకి దిగాడు. 'ఈ డీల్ చేస్తే మనకు మంచి లాభం వస్తుంది' అని మంత్రిని ఒప్పించాడు. అదే సమయంలో ఆ శాఖలోని కీలక అధికారికి కూడా 'ఆఫర్' ఇచ్చాడు. "ఆ కొనుగోలు ప్రాజెక్టు మాకు ఇవ్వండి. బాగా కీలకమైన పోస్టింగ్ మీకు ఇప్పిస్తా" అని బేరం పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

**ఏమిటీ డీల్...** టెక్నాలజీకి అధిక ప్రాధాన్యం ఇచ్చే చంద్రబాబు పాలనలో ఒక శాఖ... కంప్యూటర్ స్థాయి నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వినియోగం దిశగా దూసుకెళుతోంది. అంతకుముందే రాష్ట్రంలోని 26 యూనిట్ల పరిధిలోని 1019చోట్ల కంప్యూటర్లు పెట్టి మొత్తం సమాచారాన్ని ఆన్‌లైన్‌లోకి తెచ్చింది. అయితే... గత ప్రభుత్వం ఆ వ్యవస్థను దాదాపు నీరు గార్చేసి తిరోగమనంలోకి తీసుకెళ్లింది. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే మొత్తం కంప్యూటర్లను మార్చాల్సి ఉందని, సుమారు రూ.50 కోట్లు ఖర్చు అవుతాయని కీలకశాఖలోని ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపారు. అందుకు కేంద్రం నుంచి రూ.40 కోట్లు రాగా రాష్ట్ర ప్రభుత్వం మరో 10కోట్లు ఇచ్చింది. ఈ మొత్తంతో భారీ సంఖ్యలో డెస్క్‌టాప్ కంప్యూటర్ల కొనుగోలుకు ఆ శాఖలోని టెక్నికల్ విభాగం ప్రక్రియ మొదలు పెట్టింది. ఇదే అవకాశంగా భావించిన లాబీయిస్ట్ సూర్యా భాయ్... కీలక మంత్రికి మంచి ఆఫర్ ఉందని చెప్పాడు. డెస్క్‌టాపల కొనుగోలు ఆర్డర్ హైదరాబాద్‌కు చెందిన ఒక కంపెనీకి ఇప్పిస్తే ప్రతిఫలం భారీగా ఉంటుందని ఆశ పెట్టాడు. సంబంధిత కంపెనీ ప్రతినిధులను మంత్రితో మాట్లాడించి డెస్క్‌టాపల కొనుగోలు వ్యవహారాలు చూసే అధికారిని సైతం లైన్‌లో పెట్టాడు. ఆ మంత్రి కూడా సంబంధిత అధికారితో మాట్లాడి... ఎలాగైనా తాను సిఫారసు చేసిన కంపెనీకి డెస్క్‌టాప్ కంప్యూటర్ల ఆర్డర్లు ఇవ్వాలని ఒత్తిడి చేశారు.

**ఆ అధికారికి పోస్టింగ్ ఆశ...** ప్రధాని మోదీతో సైతం పేరు పెట్టి పిలిపించుకునే... రాష్ట్ర ప్రభుత్వంలోని ఒక పవర్‌ఫుల్ నాయకుడిని ఆ అధికారి గతంలో బాగా ఇబ్బంది పెట్టారు. అప్పటి నుంచి ఆ అధికారిపై ఆ నాయకుడు కోపంగా ఉన్నారు. ఈ క్రమంలో ఆ ఆఫీసర్‌కు మంచి పోస్టింగ్ కూడా దక్కడంలేదు. అదే సమయంలో... తాము సూచించిన కంపెనీకి డెస్క్‌టాపల కొనుగోలు ఆర్డర్ ఇస్తే, 'మంచి పోస్టింగ్' ఇస్తామంటూ మంత్రి తరఫున సూర్యా భాయ్ ఆఫర్ ఇచ్చినట్లు తెలిసింది. ఇప్పుడు ఆ శాఖలో ఇదో పెద్ద చర్చనీయాంశంగా మారింది. నిజానికి... ఆ మంత్రి వ్యవహారం ఇప్పటికే ప్రభుత్వ పెద్దల దృష్టిలో పడిం ది. శాఖలో ఓ మోస్తరు హోదా ఉండే అధికారుల బదిలీలను కూడా చేయించుకోలేకపోయారు. పోస్టింగ్‌లకు 'ధర' నిర?యించారని సమాచారం అందడంతో... ప్రభుత్వం ఈ విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించింది. మరోవైపు... సదరు మంత్రి ఇటీవల దుబాయ్ పర్యటనలూ చేస్తున్నట్లు సమాచారం అం దింది. ఈ నేపథ్యంలో... 'డెస్క్‌టాప'ల డీల్ మాట ఎలా ఉన్నా సదరు అధికారికి మాత్రం మం చి పోస్టింగ్ లభించే అవకాశమే లేదని చెబుతున్నారు. సూర్యా భాయ్ వ్యవహారంపై నిఘా విభా గం ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు తెలిసింది.

# సీతక్కకు బెదిరింపు లేఖ..

రాష్ట్ర మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ కొన్ని రోజుల క్రితం విడుదలైన మావోయిస్టుల లేఖ తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన విషయం విదితమే. అయితే, ఈ వ్యవహారంలో తాజాగా కీలక మలుపు చోటుచేసుకుంది. ఆ లేఖను తాము విడుదల చేయలేదని మావోయిస్టు పార్టీయే స్వయంగా ప్రకటించింది. వారం క్రితం మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టుల పేరుతో ఒక లేఖ వెలుగులోకి వచ్చింది. ఇది మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా ప్రచారమైంది. ఈ పరిణామంతో రాజకీయ వర్గాల్లోనూ ఆందోళన వ్యక్తమైంది. అయితే, ఈ లేఖపై మొదటి నుంచి కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్న తరుణంలో మావోయిస్టు పార్టీయే దీనిపై స్పష్టత ఇచ్చింది. సీతక్కను ఉద్దేశించి తాము ఎలాంటి లేఖ రాయలేదని తేల్చిచెబుతూ మావోయిస్టు పార్టీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. మావోయిస్టు పార్టీయే స్వయంగా ఖండించడంతో ఆ మొదటి లేఖను ఎవరు సృష్టించారు? వారి ఉద్దేశం ఏంటి? అనే దానిపై చర్చ జరుగుతోంది.

## చదువు కోసం కమిషనర్‌ను వేడుకున్న చిన్నారులు... చలించిపోయిన మంత్రి నారా లోకేశ్

చదువుకోవాలన్న తపనతో ఇద్దరు చిన్నారులు అధికారులను వేడుకున్న ఘటనపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా చలించిపోయారు. ఆ పిల్లల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను తక్షణమే ఆదేశించారు. వారి కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.జ వివరాల్లోకి వెళితే, నెల్లూరు నగరంలోని వీఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమను బడిలో చేర్పించాలంటూ కమిషనర్‌ను ప్రాధేయపడ్డారు. ఈ విషయం మీడియా ద్వారా వెలుగులోకి రావడంతో మంత్రి లోకేశ్ దృష్టికి వెళ్లింది. ఈ ఘటనపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. వారి చదువుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. పేదరికం నుంచి బయటపడటానికి విద్య ఒక్కటే బలమైన సాధనమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలన్న కసి, పట్టుదల ఉంటే ఎలాంటి కష్టాలనైనా అధిగమించవచ్చని ఆయన అన్నారు. ఈ చిన్నారుల ఆశయ సాధనకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఓ వెబ్‌సైట్‌లో వచ్చిన కథనాన్ని కూడా ఆయన తన పోస్టుతో పాటు పంచుకున్నారు.

# క్వాంటమ్‌తో నవశకం

భారత్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా క్వాంటమ్ కంప్యూటింగ్ పేరు మార్మోగిపోతోంది. భవిష్యత్తులో క్వాంటమ్ పరిశ్రమను భారత్ శాసించబోతుందా.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనున్న క్వాంటమ్ వ్యాలీతో దేశ, రాష్ట్ర ముఖచిత్రమే మారనుందా..? అనే ప్రశ్నలకు అవుననే సమాధానం వినిపిస్తోంది. దేశంలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీని అమరావతిలో ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర?యాన్ని గేమ్ చేంజర్‌గా నిపుణులు అభివరి?స్తున్నారు. ఈ క్వాంటమ్ వ్యాలీ అందుబాటులోకి వస్తే టెక్నాలజీ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. మన దేశ సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ ఎవరూ ఛేదించలేనంత పటిష'ంగా మారుతుందని, వైద్య రంగంలో నయంకాని ఎన్నో రోగాలకు వ్యాక్సిన్లు, మందులు అందుబాటులోకి వస్తాయని, వాతావరణంలోని మార్పులను, ప్రక ృతి వైపరీత్యాలను కూడా ముందే పసిగట్టవచ్చని, దేశ రక్షణ కోసం శక్తిమంతమైన ఆయుధాలను అభివృద్ధి చేయవచ్చని చెబుతున్నారు. అయితే ఇవన్నీ.. ఒక్క క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ఎలా సాధ్యమవుతాయో.. వివరంగా తెలుసుకుందాం.

**క్వాంటమ్ కంప్యూటర్ తయారీ..** 1990 నుంచి 2000 మధ్యలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐటీ సెక్టార్‌లో ఎవరూ ఊహించని అభివృద్ధిని అందుకుంది. అయితే ఈసారి ఐటీ పరిశ్రమకు బదులుగా క్వాంటమ్ ఇండస్ట్రీలో ఆ అభివృద్ధిని తీసుకురావాలని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం అమరావతిలోని 50 ఎకరాలలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు కోసం ఇప్పటికే భూమిని కేటాయించింది. అయితే ఈ క్వాంటమ్ వ్యాలీని ముందుకు నడిపించేది క్వాంటమ్ కంప్యూటర్. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు కలిసి త్వరలోనే భారతదేశపు చరిత్రలోనే అత్యంత శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్‌ను తయారు చేయబోతున్నాయి. క్వాంటమ్ సిస్టమ్-2గా భావిస్తున్న ఇది 156 క్యూబిట్ల సామర్థ్యం ఉండే హెరాన్ ప్రాసెసర్ ద్వారా పనిచేస్తుంది.

**క్వాంటమ్ టెక్నాలజీ అంటే ఏమిటి..?** క్వాంటమ్ టెక్నాలజీ అనేది భౌతికశాస్త్రం, ఇంజనీరింగ్ విభాగాల కలయిక. ప్రస్తుతం మనం వాడే సాధారణ కంప్యూటర్ల కన్నా సూపర్ కంప్యూటర్స్ చాలా పవర్‌ఫుల్‌గా పనిచేస్తాయి. కానీ.. ఆ సూపర్ కంప్యూటర్ల కన్నా లక్షల రెట్లు ఎక్కువ సామర్థ్యంతో పనిచేసేవే ఈ క్వాంటమ్ కంప్యూటర్లు. దీనికి కారణం మనం వాడే సాధారణ కంప్యూటర్ల బైనరీ మీద ఆధారపడి పనిచేస్తే.. ఇవి క్వాంటమ్ మెకానిక్స్ సూత్రాల ఆధారంగా పనిచేస్తాయి. బైనరీ సిస్టమ్‌లో 0, 1 అనే రెండు బిట్స్ ఉంటాయి. ఇక్కడ జీరో అంటే ఆఫ్ అని.. వన్ అంటే ఆన్ అని అర్థం. అదే క్వాంటమ్ కంప్యూటర్స్‌లో మాత్రం క్వాంటమ్ బిట్స్ ఉంటాయి. వీటినే క్యూబిట్స్ అని కూడా అంటారు. ఈ క్యూబిట్స్ ప్రత్యేకత ఏమిటంటే.. ఇవి ఒకేసారి జీరోగానూ, వన్‌గానూ ఉండగలవు. దీనినే క్వాంటమ్ ఫిజిక్స్‌లో క్వాంటమ్ సూపర్ పొజిషన్ అని అంటారు. ఈ సూపర్ పొజిషన్ సాయంతో సాధారణ కంప్యూటర్‌లో రెండు బిట్లు చేసే పనినే క్వాంటమ్ కంప్యూటర్‌లో ఒక బిట్ మాత్రమే పూర్తి చేయగలదు. ఇలా క్యూబిట్స్ సంఖ్య పెరిగేకొద్దీ కంప్యూటర్ ప్రాసెసింగ్ పవర్ అనేది విపరీతంగా పెరుగుతుంది. రెండు క్యూబిట్స్ ఉన్న కంప్యూటర్ నాలుగు పాజిబుల్ వ్యాల్యూసని కనుక్కోగలిగితే 20 క్యూబిట్స్ ఉన్న కంప్యూటర్ 10 లక్షల కన్నా ఎక్కువ వ్యాల్యూసని గుర్తించగలదు.

**తయారీ అంత ఈజీ కాదు** నేషనల్ క్వాంటమ్ మిషన్‌లో భాగంగా ఇటీవల బెంగళూరుకు చెందిన క్యూపై ఏఐ అనే కంపెనీ భారతదేశపు మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్‌ను తయారు చేసింది. ఇది 25 సూపర్ కండక్టింగ్ క్యూబిట్స్ సహాయంతో పనిచేస్తుంది. ఇక అమరావతిలో నిర్మించబోయే క్వాంటమ్ కంప్యూటర్ అయితే.. 156 క్యూబిట్‌ల ప్రాసెసింగ్ పవర్‌తో పనిచేయనుంది. అందుకే దీన్ని భారతదేశపు అత్యంత శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్ అని పిలుస్తున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఆల్గరిథమ్స్‌ను రాయడానికి ఏ హార్డ్‌వేర్‌ను అయితే ఉపయోగిస్తున్నారో ఇది కూడా ఆ విభాగంలోకే వస్తుంది. అలాగే ఈ క్వాంటమ్ కంప్యూటర్ల డిజైన్ కూడా మనం రోజూ వాడే సాధారణ కంప్యూటర్లతో పోలిస్తే చాలా విభిన్నంగా ఉంటుంది. ఈ సిస్టమ్ మొత్తాన్నీ కూడా ఒక సీల్డ్ బాక్స్‌లో పెడతారు. క్వాంటమ్ కంప్యూటర్లను తయారు చేయడం అంత ఈజీ కాదు. ఎందుకంటే ఇప్పుడు మనం వాడే సాధారణ కంప్యూటర్లలో ట్రాన్సిస్టర్లు కదలకుండా ఫిక్స్‌డ్‌గా ఉంటాయి. క్వాంటమ్ కంప్యూటర్లలో అలాకాదు. ఇక్కడ పార్టికల్స్ అనేవి ఎప్పుడూ కదులుతూనే ఉంటాయి. కాబట్టి చిన్న వైబ్రేషన్ వచ్చినా.. టెంపరేటచర్‌లో చిన్న తేడా వచ్చినా.. రేడియేషన్ పెరిగినా.. ఇలా చిన్న అంతరాయం ఎదురైనా ఇవి మైక్రో సెకన్లలోనే తమ క్వాంటమ్‌లను కోల్పోతాయి. అప్పుడు ఈ ప్రాజెక్టు కోసం పెట్టిన ఖర్చంతా వృథా అవుతుంది. కాబట్టే వీటిని బయటి ప్రపంచంతో సంబంధం లేనటువంటి ఒక ప్రత్యేకమైన ఆపరేటింగ్ రూమ్స్‌లో ఉంచుతారు. అలాగే -273 డిగ్రీల చల్లటి వాతావరణం మధ్యలో వీటిని ఏర్పాటు చేస్తారు. దీనికోసమే ఈ కంప్యూటర్‌ని ఒక సీల్డ్ బాక్సులో భద్రపరుస్తారు. కాబట్టి క్వాంటమ్ కంప్యూటర్ దాని పూర్తిసామర్థ్యంతో పనిచేయాలంటే ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

# ఆత్మీయ భరోసా ఇంకెప్పుడు?

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కోసం రేషన్ కార్డును యూనిట్‌గా సెంటు భూమి లేని నిరుపేదలను అర్హులుగా గుర్తించారు. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకం కింద కనీసం 20 పనిదినాలు పూర్తి చేసి ఉండాలి. అయితే కుటుంబంలో యజమానిగా ఎవరు ఉన్నా సదరు కుటుంబంలోని మహిళను ప్రభుత్వం లబ్ధిదారుగా ప్రభుత్వం గుర్తించింది. ఈ లెక్కన జిల్లాలో 19,082 మంది అర్హులకు సాయం అందించాలని అధికారులు జాబితాను రూపొందించారు. మొదటి విడత నగదు సాయం ఆరు వేల రూపాయల నగదును ఈ ఏడాది జనవరి 26 తేదీన జమ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ పథకాల అమలు కోసం మండలానికి ఓ గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేశారు. జిల్లాలో 15 గ్రామాల్లో ఎంపిక చేసిన లబ్ధిదారులకు మాత్రమే నగదు జమ చేశారు. మిగిలిన అర్హులకు మార్చి 31 వరకు జమ చేస్తామని పలు మార్లు ప్రజాప్రతినిధులు ప్రకటించినా అమలుకు నోచుకోలేదు. రెండోవిడత సాయం అందించాల్సిన సమయం వచ్చినా ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. అయితే ఇటీవల రైతుభరోసా నిధులు విడుదల చేయడంతో అర్హులు ఆత్మీయ భరోసాపై ఆశలు పెట్టుకున్నారు.

## శేషాచలం ఫారెస్ట్ లో 'పుష్ప' సీన్... పోలీసులపై స్మగ్లర్ల దాడి

శేషాచలం అడవుల్లో 'పుష్ప' సినిమా సీన్ కనిపించింది. ఎర్రచందనం స్మగ్లర్లు మరోసారి రెచ్చిపోయారు. అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపైనే ఎదురుదాడికి దిగారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ దాడిలో ఒక స్మగ్లర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు, సుమారు రూ. 80 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, సుండుపల్లి మండలం కావలిపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను ఒక డంపింగ్ కేంద్రం నుంచి తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని స్మగ్లర్లను పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసులను చూసిన సుమారు 11 మంది స్మగ్లర్లు, కూలీలు వారిపై కత్తులు, గొడ్డళ్లతో దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు ధైర్యంగా వారిని ఎదుర్కొని, తమిళనాడుకు చెందిన గోవిందన్ అనే స్మగ్లర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన 10 మంది అక్కడి నుంచి పరారయ్యారు. ఈ సందరరేగా, రూ. 80 లక్షల విలువ చేసే 26 ఎర్రచందనం దుంగలతో పాటు, రెండు కత్తులు, రెండు గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పీ వెంకటాద్రి తెలిపారు. గోవిందన్‌పై గతంలోనూ ఇలాంటి నాలుగు కేసులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. పరారైన స్మగ్లర్ల కోసం ప్రత్యేక బ ృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. తమిళనాడు నుంచి కొందరు వ్యక్తులు ఈ ప్రాంతంలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నట్లు సమాచారం ఉండటంతో గ్రామాల్లో నిఘా పెంచామని పోలీసులు తెలిపారు.



## అర్జెంటీనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ..

అర్జెంటీనా పర్యటనకు వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి అక్కడ ఘన స్వాగతం లభించింది. బ్యూనస్ ఎయిర్స్‌లోని అల్వియర్ ప్యాలెస్ హోటల్‌కు చేరుకున్న ఆయనకు అక్కడి ప్రవాస భారతీయులు 'మోదీ-మోదీ', 'జై హింద్', 'భారత్ మాతా కీ జై' నినాదాలతో బ్రహ్మరథం పట్టారు. దీంతో హోటల్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ప్రవాసులు సంప్రదాయ శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో ప్రధానికి స్వాగతం పలికారు. ఈ సందరరేగా మోదీ అక్కడి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. చాలా మంది ఆయన నుంచి ఆటోగ్రాఫ్‌లు అందుకుని తమ సంతోషాన్ని పంచుకున్నారు. అంతకుముందు ఎజీజా అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన మోదీకి అర్జెంటీనా ప్రభుత్వం లాంఛనప్రాయ స్వాగతం పలికింది. ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యం ఉంది. దాదాపు 57 సంవత్సరాల సుదీర విరామం తర్వాత ఒక భారత ప్రధాని అర్జెంటీనాలో ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. "అర్జెంటీనాతో సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో బ్యూనస్ ఎయిర్స్‌లో అడుగుపెట్టాను. అధ్యక్షుడు జేవియర్ మిలీతో సమావేశమై, విస్తృతంగా చర్చలు జరపడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ప్రధాని మోదీ తన అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. రెండు రోజుల ఈ పర్యటనలో భాగంగా మోదీ అర్జెంటీనా జాతీయ నేత జనరల్ జోస్ డి శాన్ మార్టిన్ విగ్రహానికి నివాళు లర్పిస్తారు. అనంతరం అధ్యక్షుడు మిలీతో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. 2019లో భారత్-అర్జెంటీనా సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేరాయి. వాణిజ్యం, రక్షణ, వ్యవసాయం, గ్రీన్ ఎనర్జీ వంటి పలు కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతోంది.

## మంగళగిరి ఎయిమ్స్ లో ర్యాగింగ్... 13 మందిపై కఠిన చర్యలు

గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో ర్యాగింగ్ ఘటన చోటుచేసుకున్నట్లు యాజమాన్యం అధికారికంగా ధ్రువీకరించింది. ఈ ఘటనకు బాధ్యులుగా తేలిన 13 మంది సీనియర్ వైద్య విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఎయిమ్స్ అధికార ప్రతినిధి డాక్టర్ వంశీకృషా?రెడ్డి వెల్లడించారు. వివరాల్లోకి వెళితే, జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదులపై ఎయిమ్స్ యాజమాన్యం అంతర్గత విచారణ చేపట్టింది. విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో, 13 మంది విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు అమలు చేసినట్లు డాక్టర్ వంశీకృషా?రెడ్డి తెలిపారు. బాధ్యులైన విద్యార్థుల నుంచి క్షమాపణ లేఖలు స్వీకరించడంతో పాటు, వారిని హాస్టల్ నుంచి బహిష్కరించినట్లు చెప్పారు. అంతేకాకుండా, ఒక్కొక్కరికి రూ. 25,000 చొప్పున జరిమానా విధించినట్లు ఆయన వివరించారు. జూన్ 22న ర్యాగింగ్ ఘటన జరిగిన రోజే పోలీసులకు ప్రాథమిక సమాచారం అందించామని వంశీకృషా?రెడ్డి స్పష్టం చేశారు. తమ వైపు నుంచి విచారణ ప్రక్రియ పూర్తిగా ముగిసిందని, ఇక పోలీసుల విచారణ మాత్రమే మిగిలి ఉందని అన్నారు. పోలీసుల నుంచి స్పందన ఆలస్యమైతే దానికి తమ బాధ్యత కాదని ఆయన వ్యాఖ్యానించారు.

## సుపరిపాలనలో తొలి అడుగు... కరపత్రాలతో ప్రజల్లోకి వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు



చిన్న బమ్మిడి గ్రామానికి చేరుకున్న అచ్చెన్నాయుడికి స్థానిక ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలోని ప్రతి ఇంటి గడప తొక్కుతూ, ప్రభుత్వ పనితీరును ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. ఏడాది పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో మేలు జరిగిందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాల అమలు తీరును, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వారికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం దాదాపుగా నెరవేర్చిందని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన పరిశ్రమలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషితో తిరిగి తీసుకువస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.



# అటు ఆరోగ్య అవగాహన సదస్సులు





## ఇటు లీకులకు మరమ్మతులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 6 :** డెంగ్యూ వ్యతిరేక మాసవత్సం దినోత్సవం సందరరేగా ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఒకటే మార్గం అంటూ ప్రజలకు వివరించి చెబుతున్నారు. బండి ఆత్మకూరు ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి ఆశా కార్యకర్తలు శనివారం కుమ్మరి కుంటలో పర్యటించారు. ప్రజలు రోడ్లపై మురికి నీటిని వదలడంతోపాటు వచ్చు నీటిని కూడా రోడ్డుపై వదులుతూ ప్రజలు అనారోగ్యాల పాలు ఎందుకు కారణభూతులవుతున్నారని గుర్తించారు. ఈ విషయంలో అక్కడివారిని పిలిపించి అవగాహన కల్పించారు. వీధుల పరిశుభ్రంగా ఉంచుకోకుంటే మీరే అనారోగ్యాల పాలవుతారని ప్రజలను సున్నితంగా హెచ్చరించారు. మరోవైపు కుమ్మరి కుంటలోని కుంటలో ఓ మడుగులో పాచి పే రుకొని పోయిన విషయాన్ని గుర్తించారు. అయితే ఇక్కడ పైప్ లైన్ లోకి సంబంధించి లీకు ఏర్పడంతో మడుగుల మారిందని గుర్తించారు. ఈ విషయాన్ని సంబంధిత మలేరియా అధికారులకు ఫిర్యాదు చేసే పనిలో పడ్డారు. మరోవైపు బండి ఆత్మకూరు పంచాయతీ అధికారులు గ్రామీణ రక్షిత నీటి సరఫరా పథకానికి సంబంధించి లీకులను మరమ్మత్తు చేసే పనులలో నిమగ్నమయ్యారు. నెలల తరబడి నుండి గ్రామంలో లీకులు ఏర్పడడంతో నల్లాల నీరు కలుషితమైపోతున్నాయి. పంచాయతీ సిబ్బందిని ఈ ప్రాంతాలకు రప్పించి లీకులు ఏర్పడ్డ చోట గుంతలు తవ్వించి మరమ్మతులు చేయించి పూడ్చి వేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు అక్బర్ చక్రధర్ లు క్షేత్రస్థాయిలో ఇప్పటికి వచ్చి మరమ్మత్తుల విషయాలను పరిశీలించి పంచాయతీ సిబ్బందికి తగు సూచనలను చేస్తున్నారు. గ్రామంలో ఇప్పటికే పదికి పైగా లీకు లు పడ్డచోట మరమ్మతులు చేయించడం జరిగిందని మరి కొన్ని చోట్ల లీకులు ఉన్నట్లుగా గుర్తించామని వాటిని కూడా త్వరలో మరమ్మతులు చేయించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి అక్బర్ పేర్కొన్నారు.

## సంత జూటూరులో సహకార వారోత్సవాలు







**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 6 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంతజూ టూరు గ్రామంలో ని పరమటూరు రైతు సేవ సహకార సంఘంలో శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని నిర్వహించారు. వెలుగోడు కేడీసీసీ బ్యాంకు మేనేజర్ సుధారాణి అసిస్టెంట్ మేనేజర్ శ్రీవాణి తోపాటు చుట్టుపక్కల గ్రామాల రైతులు పరమటూరు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ వారోత్సవాల్లో సహకార ఉద్యమం ఆశయాలు లక్ష్యాలను గురించి ప్రజలలో చైతన్యం కలిగించేలా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. 1923 జూలై నెల మొదటి శనివారం నుండి అంతర్జాతీయ సమాఖ్య చే జరుపబడుతున్న సహకార ఉద్యపు వార్షిక వేడుక. పదోన్నదో 1992 డిసెంబర్ 16న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 47/90 ప్రకారం ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని అప్పట్లో తీర్మానం చేశారు. అంతర్జాతీయ సహకార సమాఖ్య ఏర్పడి 100 సంవత్సరాలు అయిన సందరరేగా 1995 నుండి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. సహకార సంఘాల నేతలు తమ కార్యాలయం వద్ద సహకార జెండాలను ఆవిష్కరించారు. వెలుగోడు కేడీసీసీ బ్యాంకు మేనేజర్ సుధారాణి అసిస్టెంట్ మేనేజర్ వాణి సహకార సంఘం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో గోపాల్ తో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వ హయంలో రాజధాని , పోలవరం నిర్మాణం గాలికొదిలేశారు





**-ముఖ్యమంత్రి చంద్రబాబు సంపద సృష్టించి ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు**

**-త్వరలో రైతు ఖాతాలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ**

**-ఇంటింటికి కూటమి పాలనలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నంద్యాల జూలై 05 . పల్లె వెలుగు** ):గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని , పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిగా గాలికి వదిలేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి , నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడులు విమర్శించారు. ఈ సందరరేగా నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి , నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు కలసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి పనులను ప్రజలకు వివరించారు.స్వయంగా ప్రజలని సమస్యలను అడిగి తెలుసుకోని మై టిడిపి ఆప్ నందు నమోదు చేయడం జరిగింది అలాగే అధికారులకు కూడా సమస్యలను వివరించి త్వరలో పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కొత్తపల్లె కి విచ్చేసిన మంత్రి , ఎంపీ , నంద్యాల పరిశీలకులకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ ప్రజలు నీరాజనాలు పలికారు. ముందుగా గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు.ఈ సందరరేగా రాష్ట్ర మంత్రిఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారని . కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని , పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు . అంతే కాకుండా ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన తల్లికి వందనం పథకం కింద ఇంట్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15 వేలు మంజూరు చేశారని తెలిపారు. అంతేకాకుండా 3 వేలు ఉన్న పెన్షన్ రూ. 4 వేలకు పెంచి ప్రతినెల 1వ తారీఖున సాయంకాలం లోపు 64 లక్షల పేద కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కుతుందని తెలిపారు. అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద స ృష్టించి రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తున్నాడని తెలిపారు. ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నారు అన్నారు . అంతేకాకుండా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. మరో 20 ఏళ్లు రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉండాలని చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి గా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు.నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సంక్షేమం అభివ ృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో కూటమి ప్రభుత్వం చేసిన అభివ ృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి తెలియజేస్తామని తెలిపారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి పాలన సాగిందని అన్నారు. అలాగే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపి లో అభివ ృద్ధి జరుగుతుందని మరో ఐదేళ్లలో అభివ ృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా మారుతుందన్నారు.నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివ ృద్ధి వైపు నడిపించే సమర్ధవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం కొనసాగిందని మరో 50 ఏళ్లు అభివ ృద్ధిలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. ఇలాంటి తరుణంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివ ృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధిలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదలకు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే భాగ్యాన్ని కూటమీ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పార్టీ కోసం బాగా కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారికి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు





## సుపరిపాలనలో తొలి అడుగు... ధర్మవరంలో అప్పలరాజును పరామర్శించిన హోంమంత్రి అనిత

ఏపీ హోంమంత్రి అనిత నేడు అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం ధర్మవరం గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పల్లా అప్పలరాజును పరామర్శించి ధైర్యం చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ సీనియర్ నేత కలిగట్ల సూర్యనారాయణను కూడా అనిత పరామర్శించారు. అంతకుముందు, ఆమె గ్రామంలోని శ్రీ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇక, 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. అనంతరం గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందరరేగా మంత్రి అనిత మాట్లాడుతూ.. తాను ఎన్నికల కోసం రాలేదని, ప్రజల బాగోగులు తెలుసుకునేందుకు వచ్చానని స్పష్టం చేశారు. ధర్మవరం గ్రామ అభివ ృద్ధికి కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు.గత ఐదేళ్ల పాలనలో గ్రామాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి విమర్శించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి .



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల బొమ్మల సత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో శనివారం బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ పేద రోగులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు, నిరుపేద రోగులకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అవసరమైన రోగులకు త్వరగా విడుదల చేస్తూ భరోసా కల్పిస్తున్నారని ఆమె వివరించారు. ఎంపీ గా తాను సీఎం రిలీఫ్ ఫండ్ కు సిఫారసు చేసిన వెంటనే బాధిత రోగులకు నిధులు విడుదల చేస్తూ వారి అకౌంట్ కే జమచేయడం జరుగుతుందని, అందులో భాగంగా నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం బాచుపల్లె గ్రామానికి చెందిన ముత్యాలపపాటి మహ్మద్ హుసేన్ కు రూ.81311 వేలు, నంద్యాల ఎస్ బి ఐ కాలనీకీ చెందిన అనకాల సుజాత కు రూ. 31278 వేలు, నంద్యాల జగజ్జనని నగర్ కు చెందిన చాకలి లక్ష్మీదేవికి రూ. 45000వేలు, నంద్యాల ముల్లాపేటకు చెందిన ముళ్ళ అస్మా కు రూ. 20000 వేలు, నంద్యాల మండలం అయ్యాలూరుకు చెందిన సయ్యద్ నజియా సుల్తానాకు రూ.35000వేల చెక్కులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు.

## నంద్యాల సబ్ డివిజన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 104 మంది నిందితులు.

**నంద్యాల ట్రాఫిక్ పోలీస్ వారు 60 కేసులు నమోదు.**

**ఒక్కొక్కరికి 1,000/- రూపాయల చొప్పున 1,04,000/- ల జరిమాన విధించిన న్యాయస్థానం.**

**రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించిన పోలీస్ అధికారులు.**





**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద. జావళి ఆలోన్స్ ఐపీఎస్ సూచనలతో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నంద్యాల సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో స్కూలు,కాలేజీలు,ముఖ్యమైన కూడళ్లలో లారీ మరియు ఆటో అసోసియేషన్ వారికి వివిధ రకాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 104 మందిని గుర్తించి వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా ఇందులో ట్రాఫిక్ పోలీస్ వారు 60 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. కేసు నమోదు అనంతరం వారిని కోర్ట్ నందు హాజరు పరచగా కోర్టు వారు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున 1,04,000/-రూపాయలు జరిమాన విధించడం జరిగింది. నంద్యాల సబ్ డివిజన్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# ఆర్టీసీ బస్టాండు అభివృద్ధిపై శ్రద్ధ చూపని ప్రభుత్వాలు





## ప్రయాణికులపై పడుతున్న సిమెంటు,స్టీలు, కంకర ప్రమాదం పొంచి ఉన్నది: వెంటనే స్పందించాలి. పి. పి.ఎస్. ఎస్.

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఒకప్పుడు రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన కర్నూలు ఆర్టీసీ కొత్త బస్టాండు నేడు శిథిలావస్థకు చేరి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారినా.. బస్టాండు అభివ ృద్ధిపై ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టడం లేదని కర్నూలు ఫుడ్ బ్యాంక్ చైర్మన్ ఆర్. చంద్రశేఖర్, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, ఏ. వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివిధ కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులతో ఆర్టీసీ బస్టాండు లో పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పటి రాజధాని, రాయలసీమ ముఖద్వారమైన కర్నూలు ఆర్టీసీ బస్టాండు అభివ ృద్ధిపై గత ప్రభుత్వం తో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా స్పందించడం లేదని విమర్శించారు.బస్టాండులో కొన్ని ప్లాటూరాల దగ్గర బస్సుల కోసం నిలుచున్న ప్రయాణికులపై కంకర,స్టీల్ తోపాటు సిమెంటు పెచ్చులు ఊడి పడుతున్నా.. అధికారులు స్పందించడం లేదని కొందరు ప్రయాణికులు శాపనార్థాలు పెట్టినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. బస్టాండ్ లో పరిధీలు, సన్ సైడ్ లు, శిథిలావస్థకు చేరినందువల్ల ప్రమాదం పొంచి ఉందని అన్నారు.బస్టాండ్ ఆవరణంలో వర్షం నీరు నిలిచి ప్రజలకు అసౌకర్యంగా మారిందన్నారు. ఎగుడు దిగుడు రోడ్లతోపాటు వ్యర్థాలు పేరుకుపోయి బస్టాండ్ పరిసర ప్రాంతాలు స్మశానంలా తయారయ్యాయని విమర్శించారు. ప్రయాణికులు ప్రమాదాలకు గురి కాకముందే అధికారులు స్పందించి బస్టాండ్ లో శిథిలమైన భవనాలను మరమ్మత్తులు చేసి బస్టాండ్ మొత్తం అభివ ృద్ధి చేయాలని ఆర్టీసీ అసిస్టెంట్ ఇంజనీర్ జనార్ధన్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ పర్యటనలో వివిధ కాలనీల ప్రతినిధులు కె. గోపీనాథ్, టి. షంషుద్దీన్, పి.పి.ఎస్ఎస్ నాయకులు ఎం.డి. యూనుస్, కె. శ్రీనివాసులు,ఎన్. మద్దిలేటి,ఎస్. రమణ గౌడ్ ల తోపాటు కొందరు ప్రయాణికులు కూడా పాల్గొన్నారు.



# డాక్టర్ ల సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ ల సమస్య తీర్చిన ప్రభుత్వం...





## పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్...

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లాలోని డాక్టర్ల సర్టిఫికెట్ రెన్యువల్, రీ-రిజిస్ట్రేషన్ మరియు ఇతర సేవల కొరకు జిల్లాలోనే రిజిస్ట్రేషన్ యూనిట్ ఏర్పాటు చేసి డాక్టర్ ల రిజిస్ట్రేషన్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చిందని పేర్కొన్నారు. శనివారం ఉదయం కర్నూలు మెడికల్ కాలేజ్ కాంప్లెక్స్ లో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన డాక్టర్ సర్టిఫికెట్ల రిజిస్ట్రేషన్ యూనిట్ ను పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర మఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు మరియు మంత్రి లోకేష్ గారు ఎల్లప్పుడు ప్రజలకు మంచి చేయాలి అని నూతనగా ఆలోచించే స్వభావం కలవారు.దానిలో భాగంగా ప్రజలకు 500 సర్వీసులతో వాట్సఅప్ గవర్నెన్స్ ను అభివృద్ధి చేశారు. అదేవిధంగా మన రాష్ట్రంలో ఉన్న డాక్టర్లు వారి సర్టిఫికేట్ ల రిజిస్ట్రేషన్ లు,రీ-రిజిస్ట్రేషన్ లు మరియు ఇతర సేవలను ఎక్కడికక్కడ జిల్లా లో చేయించే ఏర్పాట్లు చేసినారు.గతంలో రిజిస్ట్రేషన్ల కొరకు విజయవాడకు వెళ్ళవలసి వచ్చేది, విజయవాడ కు వెల్లడము,ఏదైనా సర్టిఫికెట్ తక్కువ అయితే తిరిగి వెనక్కి రావడం చాలా శ్రమతో మరియు ఖర్చు తో కూడుకున్న వ్యవహారం, డాక్టర్ తమ విలువైన సమయం వెచ్చించడం 60 సంవత్సరాలు పై బడ్డ డాక్టర్లకు ఇంకా కష్టంగా ఉంటుంది.ఆ కష్టాల నుండి డాక్టర్లను విముక్తి చేశారు.ఇప్పుడు జిల్లా కేంద్రంలోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. అందుకు మెడికల్ కౌన్సిల్ చైర్మన్ మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు. ఇటువంటి సేవలను డెంటల్ డాక్టర్లకు కూడా వర్తింప చేసే చర్యలు చేపట్టాలని చైర్మన్ ను మంత్రి కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు (ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ )మాట్లాడుతూ... జిల్లా స్థాయిలోనే రీ-రిజిస్ట్రేషన్ మరియు రెన్యువల్ చేయించే సేవలను తీసుకుని వచ్చామని , ప్రతి శనివారం, ఆదివారం ఈ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గతంలో 40 వేల నుండి 50 వేల వరకు ఉండే రీ-రిజిస్ట్రేషన్ ను ఇప్పుడు 75 సంవత్సరాలు పైన ఉన్న వారికి 6 వేల రూపాయలకు, 75 సంవత్సరాలు లోపల ఉన్నవారికి 8 వేల రూపాయలకు రిజిస్ట్రేషన్ చేయబడుతుందని తెలియజేశారు. ఐదు సంవత్సరాల కాలం కంటే మూడు నెలల ముందు గా కూడా రెన్యువల్ చేసుకోవచ్చని, బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేసిన వారు ఆన్లైన్ లోనే రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ...చాలామంది డాక్టర్లు రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించుకొనకుండా ప్రాక్టీస్ లో ఉంటారని, దీనివల్ల వారి వైద్య వృత్తికి ఇబ్బందులు కలుగుతాయని , ఇప్పుడు విజయవాడకు వెళ్లకుండా కర్నూల్లోనే రెన్యువల్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉన్నందున డాక్టర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ విధమైన ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని మెడికల్ కౌన్సిల్ను అభినందించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరి ఇండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినర్సమ్మ లు మాట్లాడుతూ... డాక్టర్లకు ఈ విధమైన మంచి అవకాశం కల్పించిన మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీహరి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశానికి కళాశాల ప్రొఫెసర్ లు పాల్గొన్నారు

# పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి.

## స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి. ఆదానితో జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి. సిపిఐ .




పల్లె వెలుగు నంద్యాల రూరల్. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈరోజు స్థానిక సంజీవనగర్ గేట్ సర్కిల్లో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు తెలిపారు అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15 ,485 కోట్ల భారం ప్రజలపై మోపినట్లు తెలిపారు. అంతేకాక గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నది కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి విద్యుత్ బారాలను మోపడం ప్రజలను దారుణంగా మోసగించడమేనని అన్నారు.

గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్తు చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. మంత్రి లోకేష్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రజలు పగల గొట్టాలని అందుకు నాదే బాధ్యత అన్నారు. నేడు నోరు మెదపడం లేదని ఆదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని గతంలో వారు డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన ఏడాది కాలంలో నాలుగు సార్లు విద్యుత్తు చార్జీల బారాలను ప్రజలపై మోపాడు గృహవి నియోగాలకు సంబంధించిన విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్ల పాటు దాదాపు ఒక లక్ష పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందని చెప్పారు. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్ష కాని నోరు మెదపడం కానీ చేయడం లేదని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, ఆదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది .

## పార్టీ అధిష్టానం అదేశాల మేరకే నాయకులు, కార్యకర్తలు పని చేయాలి

## పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు...ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పార్టీ అధిష్టానం అదేశాల మేరకే నాయకులు, అధికారులు పని చేయాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు...కర్నూలు జిల్లా ఆస్పరిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డిల తో కలిసి ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ఆలూరు టిడిపి లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, ఎక్కడా వర్గ విభేదాలు లేకున్నా పార్టీ తలపెట్టె ప్రతి కార్యక్రమంలో అందరిని సమన్వయం చేయడానికి తనతో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు లను నియోజకవర్గ ప్రోగ్రాం కమిటీ కో ఆర్డినేటర్లుగా నియమించిందన్నారు.. నియోజకవర్గం లో ఎలాంటి సమస్యలు ఉన్నా కమిటీ దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందన్నారు.. కార్యకర్తలకు న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనేనని, అందుకు నిదర్శనం సాధారణ ఎంపిటీసీ గా ఉన్న తనని ఎంపీగా చేయడమేనన్నారు.. పార్టీకి వ్యతిరేకంగా పని చేసే వారి పై క్రమ శిక్షణ చర్యలు తప్పవని ఎంపీ హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మండల టిడిపి అధ్యక్షుడు పరమ రెడ్డి , మాజీ జెడ్పిటీసీ మురళి రెడ్డి మరియు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా జే లక్ష్మీ నరసింహ యాదవ్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఏఐసిసి సభ్యులు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ ను అధిష్టానం నియమించినది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి అంబటి రామకృష? యాదవ్ స్థానంలో జే లక్ష్మీ నరసింహ యాదవ్ ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి నియమించడ మైనదని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. అనంతరం లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో కర్నూల్ జిల్లా ఇన్చార్జిగా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కాంగ్రెస్ సీనియర్ నాయకులను, కోఆర్డినేటర్లను కలుపుకొని వచ్చే వారంలో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని లక్ష్మీ నరసింహ తెలియజేశారు.

## గూడెం కొట్టాల వాసులకు పట్టాలు ఇస్తాం.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## జాయింట్ కలెక్టర్‌తో కలిసి గూడెం కొట్టాలను సందర్శించిన మంత్రి టి.జి భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న గూడెం కొట్టాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ సందర్శించారు. గూడెం కొట్టాల ప్రజలతో మాట్లాడి పట్టాలు ఇచ్చే విషయంపై చర్చించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో ఇక్కడ పర్యటించిన సమయంలో గూడెం కొట్టాల ప్రజలకు నివాసం ఉంటున్న చోటే పట్టాలు కావాలని అడిగారన్నారు. వెంటనే స్పందించిన నారా లోకేష్ తమ ప్రభుత్వం ఏర్పడ్డాక వీరికి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో వీరికి పట్టాలు ఇచ్చే విషయంపై రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించినట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. మొత్తం 155 మందికి త్వరలోనే పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వీరు కోరుకుంటున్న పట్టాలను తమ ప్రభుత్వం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐదేళ్లలో ఇల్లులేని వారు ఉండకూడదనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## కరెంటు తీగలపై వాలినా పక్షులకు షాక్ కొట్టదు... సైన్స్ రహస్యం ఇదే!

రోజూ మనం కరెంట్ స్తంభాలపై, తీగలపై పక్షులు చాలా నిశ్చింతగా కూర్చోవడం చూస్తుంటాం. కిలకిలమంటూ అటుఇటూ తిరుగుతూ కనువిందు చేస్తుంటాయి. కానీ మనలో చాలా మందికి ఓ సందేహం వస్తుంది. వేల వోల్టుల విద్యుత్ ప్రవహించే ఆ తీగలపై ఉన్నా వాటికి షాక్ ఎందుకు కొట్టదు? అదే మనం పొరపాటున తాకితే ప్రాణాలకే ప్రమాదం.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్దే నా ప్రాధాన్యత...



## పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్...

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు మెడికల్ కాలేజీ ప్రాంగణంలో వైరల్ రీసెర్చ్ దయాగ్నొస్టిక్ ల్యాబ్ భూమి పూజ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్ పాల్గొన్నారు. భూమి పూజ సందర్భంగా కర్నూలు జనరల్ ఆస్పత్రి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నాం అని మంత్రి పేర్కొన్నారు. శనివారం ఉదయం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సముదాయంలో వైరాలజీ (వి.ఆర్.డి.ఎల్) లేబరేటరీ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీ అత్యంత ప్రాముఖ్యం గలవి. ఇక్కడ నుండి ఎంతోమంది ప్రముఖ డాక్టర్లు ప్రాముఖ్యత చెందారని తెలిపారు. ఈ ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పరిచే చర్యలు తీసుకుంటున్నామని, కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు, వైద్య సదుపాయం కల్పించే చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగా వైరాలజీ ల్యాబ్ నిర్మాణానికి అనుమతులు తెప్పించుకున్నామని తెలిపారు. వైరాలజీ ల్యాబ్ అత్యంత సున్నితమైన వైద్య పరీక్షలు నిర్వహించే కేంద్రం.దానికి గాను భవనాన్ని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా క్రొత్తగా నిర్మించతలపెట్టి ప్రత్యేకమగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో నిర్మాణాన్ని చేపడుతున్నామని ఇది మూడు నెలలు లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి ఎప్పటికప్పుడు ఈ ఆసుపత్రి అవసరాలు తెలియజేస్తూ ఉన్నామని గత ప్రభుత్వం మొదలుపెట్టి నిధులు కేటాయించక ఆగిపోయిన ఓపి బ్లాక్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ మధ్యనే120 స్లైస్ సిటి స్కానింగ్ ప్రారంభించామని తెలిపారు. పి పి పద్ధతిలో సేవలందిస్తున్న స్కానింగ్ విభాగానికి నెలకు దాదాపు 30 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని ,ఆ కార్యక్రమాన్ని ఆపివేసి సొంతంగా స్కానింగ్ ఏర్పాటు చేసుకునే చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా వి.ఆర్.డి.ఎల్ అధికారిని డాక్టర్ రేణుక మాట్లాడుతూ ఈ లేబరేటరీలో ఫ్లూ , డెంగ్యూ , మలేరియా, కోవిడ్ వంటి అన్ని ప్రమాదకర వ్యాధుల పరీక్షలు నిర్వహిస్తామని ఇందుకుగాను భవనం ప్రత్యేకంగా ఉండాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ నిధులు 60లక్షల రూపాయలు వినియోగించి మూడు నెలల్లో పూర్తిచేసే చర్యలు చేపడుతున్నామని, ఈ పనులు జరగటానికి సహకరించిన మంత్రి, ప్రిన్సిపల్, జిజిహెచ్ సూపరిండెంట్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావు, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ, జి జి హెచ్ సూపర్ఇండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వైరాలజీ డిపార్ట్మెంట్ డాక్టర్ రేణుక మరియు సంబంధించిన డాక్టర్లు హాజరైనారు.



# రెండవ రోజు ఆళ్లగడ్డ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డిపో ఎదుట ధర్నా

## ఏపీఎస్ఆర్టీసీ కార్మికుల 18 డిమాండ్లను వెంటనే అమలు చేయాలి :జోనల్ కార్యదర్శి వి దేవ సాయం



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 5 పల్లె వెలుగు** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై గలమెత్తి వీటిని యాజమాన్యం అటు ప్రభుత్వము తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో ఎదుట ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై గెట్ మీటింగ్ నిర్వహించి పెద్ద ఎత్తున ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రెండో రోజు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి వి. దేవ సహాయం పాల్గొన్నారు ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు సలాం ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రెటరి డి.దానం తో కలిసి జోనల్ కార్యదర్శి వి. దేవసహాయం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి,వెంటనే చొరవ చేసుకొని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు సంబంధించిన డిమాండ్లను వెంటనే, అమలు చేయాలని రెండు రోజుల నుండి ఏపీలో అన్ని డిపోల ముందు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేస్తున్నామని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కార్మికుల సమస్యలను తీర్చాలని జోనల్ కార్యదర్శి వి దేవసాయం డిమాండ్ చేశారు. ముఖ్యంగాఆర్టీసీ కార్మికులకు సంబంధించిన ఏపీపీటీడీ తమ సంబంధించిన 18 డిమాండ్ ను వెంటనే పరిష్కరించాలని అందులో1 ముఖ్యమంత్రి పదోన్నతుల ఫైల్ అనుమతి ఇవ్వాలని, ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ సిబ్బందితో నడపాలి,12వ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించి , ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఐ ఆర్, ప్రకటించాలి డబల్ డ్యూటీ చేస్తున్న ఆర్టీసీ కార్మికుల ఉద్యోగస్తులకు అమౌంట్ పెంచాలని ,ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానం అన్నిటిని నెరవేర్చాలని కోరారు.ఈ ధర్నా కార్యక్రమంలో కె.నాగయ్య , ఏ.టీ రెడ్డి ,( ఎల్ హెచ్ ఎడిసి సుభాన్ ,చెన్నయ్య, రహీమ్, బాబు, తదితరులు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జూలై 10న రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమం

## జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ..ఈ నెల 10 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఆ మేరకు జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పేరెంట్-టీచర్ మీటింగ్ (%ౄవీ%) ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోందని కలెక్టర్ తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 10 వ తేదీన జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా మండలాల్లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారులు, ఎంఈఓలు ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు..విద్యార్థులతో స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి, కార్యక్రమానికి మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఇతర ప్రజా ప్రతినిధులను,పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు.. సంబంధిత పాఠశాల, కళాశాలల్లో ప్రతిభ సాధించిన వారు ఎవరైనా ఉంటే వారు, షైనింగ్ స్టార్ అవార్డులు తీసుకున్న వారు అలాంటి వారందరిని ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు.. అదే విధంగా పాఠశాలలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విద్యార్థి కి సంబంధించిన సమగ్ర పురోగతి కార్డులను (%ఎశ్రీఅర్అ౩ ౹ాతీశ్రీస్త్రతీవం ఋతీఎం%) అందించాలన్నారు. సమావేశంలో పాఠశాల విద్యాపరమైన పనితీరు, కార్యాచరణ ప్రణాళికల గురించి చర్చించాలన్నారు...పాఠశాల అభివృద్ధికి సంబంధించి తల్లిదండ్రుల సలహాలు, సూచనలు కూడా తీసుకోవాలన్నారు. మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు ఇవ్వాలన్నారు..తల్లులకు రంగవల్లుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ వంటి సరదా ఆటలను నిర్వహించి తల్లిదండ్రుల్లో స్నేహభావాన్ని పెంపొందింప చేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ పెరగాలని కలెక్టర్ సూచించారు.. మెగా పేరెంట్స్ టీచర్ డే రోజున గ్రీన్ పాస్ పోర్ట్ – అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించడం జరుగుతోందన్నారు..విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్ట్ జారీ చేసేందుకు రిజిస్ట్రేషన్ చేయించి, వారితో తల్లి పేరు మీద మొక్కలు నాటించాలని కలెక్టర్ ఆదేశించారు.. తరగతి గదులు, పాఠశాల ప్రాంగణాలు సుందరీకరించాలని సూచించారు..తల్లికి వందనం పేరుతో తల్లుల పాదాలకు విద్యార్థులు నమస్కారం చేసే విధంగా కార్యక్రమాన్ని రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ఆ రోజున శుభ దిన్ భోజనం పేరుతో మధ్యాహ్న భోజనం అందించాలన్నారు.. ఆయా కార్యక్రమాలు నిర్వహించేందుకు కమిటీలు ఏర్పాటు చేసుకుని మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# బొగద టన్నెల్ వద్ద వ్యక్తి మృతి.



**మహానంది, పల్లె వెలుగు** నంద్యాల గిద్దలూరు నల్లమల అడవిలోని బొగద సొరంగ రైలు మార్గంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. రైల్వే హెడ్ హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్ తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల నుంచి నరసరావుపేటకు టికెట్ తీసుకున్న వ్యక్తి బొగద టన్నెల్ వద్ద మృతి చెందారని తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు. మృతుడి వద్ద రాను పోను లభించిన టికెట్ల ఆధారంగా నరసరావుపేట ప్రాంతానికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నామన్నారు. ఆచూకీ తెలిసినవారు నంద్యాల రైల్వే పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు.

# ఘనంగా పీర్ల మధ్య సరిగెత్తు వేడుకలు..



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మొహరం పండుగ వేడుకల్లో భాగంగా శనివారం పీర్ల మధ్య సరిగెత్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్ల స్వాములకు ప్రజలు పెద్ద ఎత్తున ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. అనంతరం పీర్ల స్వాములను, సూచికలు ,దట్టిలతో అలంకరించి, గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

# విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు..



**మహానంది, పల్లె వెలుగు** విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం గాజులపల్లె గ్రామంలో విద్యుత్ సిబ్బందితో కలిసి, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. ఈనెల 9తేదిన జరిగే మౌలాలి స్వామి జియారత్ వేడుకల సందర్భంగా, విద్యుత్ సరఫరా వల్ల ప్రజలకు ఎటువంటి అపాయం, సరఫరాలో అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# రాజుగురువాయపల్లె గ్రామంలో సాగు చేసిన ప్రొద్దుతిరుగుడు పంట పరిశీలన

## బెట్ట పరిస్థితి రాకుండా,(నీటి ఎద్దడి) సంభవించకుండా తగు సంరక్షణ చర్యలు పాటించాలి,యమ్ ఏ ఓ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి



**ముద్దనూరు పల్లె వెలుగు జూలై 5** ముద్దనూరు మండలంలోని రాజుగురువాయపల్లె గ్రామంలో సాగుచేసిన ప్రొద్దుతిరుగుడు పంటను పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష?రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నల్లబెల్లె,రాజు గురువాయపల్లె, కె.తిమ్మాపురం, పెనికలపాడు, గ్రామాల్లో ప్రొద్దుతిరుగుడు పంటను సాగు చేశారని తెలిపారు. గ్రామ రైతులతో కలసి ప్రొద్దుతిరుగుడు పంటను పరిశీలించినట్లు తెలిపారు.అయితే సకాలంలో వర్షాలు లేక తక్కువ వర్షపాతము నమోదు అవడం వలన భూమిలో తేమ శాతం తక్కువ ఉండటం వలన పంట వడలి పోయి వాడు ముఖం పట్టింది అని రైతులు తెలిపారు.అయితే బెట్ట (నీటిఎద్దడి) నుండి పంట ను కాపాడుకోవాలని ఏవో రైతులకు సూచించారు.బెట్ట పరిస్థితి ఏర్పడిన పొలాల్లో యూరియా 10 గ్రాములు లేదా 19.19.19 లేదా మల్టీ కె అనే ఎరువును 5 గ్రాములు చొప్పున ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అన్నారు. అయితే రైతులు తప్పనిసరిగా బెట్ట నివారణ( సంరక్షణ )చర్యలు పాటించి పంటను కాపాడుకోవాలి అని తెలిపారు.రైతులు ఇంకా 10 రోజుల్లో వర్షపాతం నమోదు కాకపోతే ఒక్కొక్క ఎకరానికి 5000 చొప్పున పెట్టుబడి పెట్టిన డబ్బులు నష్టపోవాల్సి వస్తుంది అన్నారు.సకాలంలో వర్షం రాకపోతే తీవ్రంగా రైతులు నష్టపోతామని తెలిపారు.ఈ విషయాన్ని ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యమ్.పి.ఈ.ఓ.యమ్.జ్యోతి,పకృతి వ్యవసాయ విభాగం యల్ 1 ఆర్.రామ సుధ,మరియు గ్రామ రైతులు ,పాల్గొన్నారు.

# గిరిపుత్రుల చెంతకే రేషన్ బియ్యం




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 6:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమ్మలకుంట లోని గిరిజన పుత్రులకు రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. గత వైయస్సార్ ప్రభుత్వ హయాంలో ప్రత్యేక వాహనాల ద్వారా నిత్యవసర వస్తువులను సరఫరా చేస్తూ ఉండేవారు. అయితే ఈ నిత్యవసర వస్తువులు గిరిజనులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్నది అర్థం కానీ విషయం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో డీలర్ల ద్వారానే నిత్యావసర వస్తువులు పంపిణీ జరుగుతూ ఉండేది. ఈ మేరకు గ్రామంలో డీలర్ల ద్వారా నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తూ ఉన్నారు. మూడు నెలల క్రితం రెవెన్యూ శాఖకు చెందిన అధికారులు గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి వచ్చి డీలర్ల ఇంట్లో పరిశీలించిన మేరకు రేషన్ బియ్యం స్టాకు తక్కువగా ఉందని గుర్తించారు. ఈ మేరకు ఇరువురు డీలర్లను సస్పెండ్ చేయడం జరిగింది. అప్పటినుండి గ్రామ రెవెన్యూ కార్యదర్శి గ్రామ సహాయకుల ద్వారా రేషన్ పంపిణీ నిర్వహిస్తున్నారు. అయితే శనివారం రేషన్ పంపిణీ చెంచుగూడెంలోనే పంపిణీ చేసే చర్యలను చేపట్టారు. మండల క్లస్టర్ ఇంచార్జి కంచర్ల చిన్న లింగారెడ్డి బూత్ కన్వీనర్ మోహన్ రావు, గ్రామ టిడిపి నాయకులు నాగిరెడ్డి, ప్రసాదు, గోపాల్ హుస్సేన్, రమణ, లక్ష్మిరెడ్డి, తదితరులు ట్రాక్టర్ ద్వారా రేషన్ బియ్యం తీసుకొని వెళ్లి 40 మంది చెంచు కుటుంబాలకు పంపిణీ చేశారు. రేషన్ బియ్యం చెంచుగూడానికి తీసుకొని వచ్చి పంపిణీ చేసినందుకు గిరిజన కుటుంబాలు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాగమయమైన భారతీయ సంస్కృతిని పాశ్చాత్య సంస్కృతి రోగమయం చేసినది.

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**
**గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ప్రపంచానికి ఆదర్శాన్ని అందించిన భారతీయ సంస్కృతి ఈనాడు పాశ్చాత్య పోకడల వలన దేశంలో అనేక అనర్ధాలు జరుగుతున్నాయని, రాగమయమైన భారతీయ సంస్కృతిని పాశ్చాత్య సంస్కృతి రోగమయం చేసినదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా మండలం, తరిగోపుల గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా మూడు రోజులపాటు ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యత ృప్తదాస్, శ్రీనివాస రామానుజ దాసు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. శ్రీమద్రామాయణం, మహా భారతం, భగవద్గీతలపై వారు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను మంత్రముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీశ్రీశ్రీ గురుసిద్ద నాగసాయి బ్రహ్మవిద్యా ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీ రామానంద స్వామీజీ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు గ్రామగ్రామాలలో నిర్వహించాలని అభిలశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు ఆంజనమ్మ, అర్చకులు రామచంద్రయ్యస్వామి, గ్రామ పెద్దలు మందడి నారాయణరెడ్డి, మద్దికుంట నాగర్జునరెడ్డి, కొత్త నాగేశ్వరావు, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.శివశంకర రెడ్డి, పి. రామచంద్రుడు, స్థానిక భజన మండలి సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం






## పీ4 తొలి సమావేశంలో రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్

**పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు పక్కా ప్రణాళికలు**

**మార్గదర్శి - బంగారు కుటుంబాల ఎంపిక వేగవంతం**

**2029 నాటికి 100% అర్హులందరికీ ఇళ్ళులు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి స్వరా?ంధ్ర-పీ4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్, పార్టనర్షిప్) తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. స్వరా?ంధ్ర విజన్ -2047 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, మార్గదర్శి - బంగారు కుటుంబాల ఎంపిక అర్హతలు పక్కాగా పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 2029 నాటికి నియోజకవర్గంలో 100% అర్హులందరికీ ఇళ్ళులు తప్పనిసరిగా ఉండాలని, అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల స్థితిగతులను పరిశీలించి, అవసరమైన ఆధునికీకరణ పనులను చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని, పాతబస్తీలో విచ్చలవిడిగా ఉన్న కరెంట్ తీగల సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రధాన రహదారుల వెంట గోడలను శుభ్రపరిచి పెయింటింగ్ వెయ్యాలని, మొక్కలు నాటడం మరింత వేగవంతం చేయాలన్నారు. పార్కింగ్, వెండింగ్ జోన్ల ఏర్పాటు, పున్నమి రెస్టారెంట్ వెనుక ఖాళీ స్థలంలో వెండింగ్ జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు రహదారులపై ఆక్రమణలు తొలగించాలని, టిడ్కో గృహాల అభివృద్ధికి శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వం రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. తొలి సమావేశంలో పీ4 అమలు, ప్రధాన సమస్యల పరిష్కారం, అనేక అంశాలపై చర్చించామని వెల్లడించారు. భవిష్యత్తులో పేదరికం లేని సమాజాన్ని నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా తాను ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆగస్టు 15 నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పీ4 ద్వారా సంక్షేమ పథకాల కోత ఉండదని, ఇది సంక్షేమానికి అదనమని సీఎం స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలకు సరైన సమయంలో సహకారం, నిరంతర గైడెన్స్ ఇవ్వడం వంటివి మార్గదర్శులు బాధ్యత తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, సిఎంఎం భాస్కర్ రెడ్డి, సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# 167 జాతీయ రహదారిని పూర్తి చేయాలి

**కల్వర్టులను నిర్మించి పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మించాలి.**

**ప్రజలకు అసౌకర్యం తొలగించాలి.**

**మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి.**



**ఆదోని పల్లె వెలుగు జూలై 5** కరా?టక,ఆంధ్ర,తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాలను కలిపే అతి ముఖ్యమైన 167 జాతీయ రహదారిని అసంపూర్తిగా వదిలివేయడం వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యంగా కరా?టక లోని బళ్లారి నుంచి చింతకుంట మీదుగా ఆదోని,ఆలూరు, మంత్రాలయం కు వెళ్లే 167 జాతీయ రహదారి లో చింతకుంట సమీపంలో మూడు వంతెనలు అసంపూర్తిగా గత మూడు సంవత్సరాల నుండి నిర్మాణం పూర్తి చేయకుండా వదిలివేయడం వల్ల ఈ రోడ్లో భారీ వాహనాలు, బస్సులు, ఇతర వాహనదారులు వెళ్లడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ రోడ్డు మంత్రాలయం కు వెళ్లే భక్తులకు అతి ముఖ్యమైనది. ఇలాంటి రోడ్డును ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలివేయడం చాలా శోచనీయమని విమర్శించారు. అంతేకాకుండా బళ్లారి,జిందాల్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే భారీ వాహనాలు కల్వర్టులు పూర్తి చేయకపోవడం వల్ల ఈ వంతెనలు వద్ద బోల్తా పడటం జరుగుతుందని అనేక ప్రమాదాలకు కూడా ఈ మూడు కల్వర్టుల వద్ద జరగడం జరిగిందని అన్నారు. అధికారులు, ప్రభుత్వం కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై అనేక విమర్శలు వినిపిస్తున్నాయని స్పష్టం చేశారు. బళ్లారి నుంచి హైదరాబాదు,రాయచూర్ మొదలగు ప్రాంతాలకు వెళ్లడానికి కూడా ఇదే రోడ్డు ప్రజలకు అందుబాటులో ఉందని, కాబట్టి అసంపూర్తిగా ఉన్న మూడు బ్రిడ్జిలను వెంటనే నిర్మించి ప్రజలకు ఇబ్బందులు తొలగించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు. అలాగే ఆలూరు దాటిన తర్వాత బెలగొండ ఆంజనేయస్వామి ఆర్చి వద్ద కూడా రోడ్డు అసంపూర్తిగానే ఒక కిలోమీటర్ వరకు ఉండటం వల్ల వాహనదారులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. అలాగే చత్ర గుడి నుండి కరా?టకలోని ఎర్రగుడి మీదుగా వెళ్లే ఆంధ్ర రాష్ట్ర పరిధిలో ఉన్న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉండే రోడ్డు కూడా మూడు కిలోమీటర్ల వరకు పూర్తి అధ్వానంగా తయారైంది. కాబట్టి వెంటనే వెంటనే మన ఆంధ్ర రాష్ట మూడు కిలోమీటర్ల రోడ్డును పునర్నిర్మించి కరా?టక, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

## తిమ్మాపురం ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యం కోసం నిరీక్షణ..

**సమయపాలన పాటించని వైద్య సిబ్బంది..**

**4 గంటలకే ఆరోగ్య కేంద్రానికి తాళాలు వేసిన వైనం..**



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యు సిబ్బంది సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. శనివారం సాయంత్రం 4 గంటలకే ఆరోగ్య కేంద్రం తలుపులు మూసివేసి వెళ్లిపోయారని రోగులు తెలిపారు. దీంతో అక్కడే పడి గాపులు కాస్తున్నామని విమర్శిస్తున్నారు.కొంత మంది రోగులు ఎంతసేపటికీ వైద్యులు వస్తారంటూ సిబ్బందిని నిలదీస్తున్నారు. ముఖ్యంగా తిమ్మాపురం గ్రామానికి చుట్టుపక్కల ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి పొలం పనులకు వెళ్తుంటారు. వ్యవసాయ పనుల నిమిత్తమై వెళ్లిన రైతులు వారి పొలంలో ఏదైనా విష పురుగు కుడితే వైద్య సేవల కోసం తిమ్మాపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావలసి ఉంటుంది.రైతులు సాయంత్రం సమయంలో, వైద్య సేవల కోసం ఆరోగ్య కేంద్రం వద్దకు వస్తే ఆరోగ్య కేంద్రం మూసివేసి ఉండడమే గాక, నంద్యాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాలని అక్కడి సిబ్బంది ఉచిత సలహాలు ఇస్తున్నారని రైతులు తెలిపారు.జిల్లా ఉన్నత అధికారులు స్పందించి, వైద్యులు, సిబ్బంది ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

## శ్రీశైల జలాశయానికి భారీగా వరద



**పల్లె వెలుగు శైలం ప్రాజెక్ట్....** శ్రీశైలం జలాశయంకి భారీగా కొనసాగుతున్న వరద .ఎగువ పరివాహక ప్రాంతాలు అయినటువంటి జూరాల నుండి 1,21,461 మరియు సుంకేసుల నుండి 66,589 క్యూసెక్కుల వరద నీరు.శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. జలాశయానికి ప్రస్తుతం ఇన్ ఫ్లో 1.88,060 ఉండగా అవుట్ ఫ్లో 67,019 ఎడమ కుడి జల విద్యుత్ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తున్నారు.అయితే శ్రీశైలం జలాశయం పూర్తిస్దాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 877.40 అడుగులగా ఉంది అలానే జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 165.1050 టీఎంసీలుగా ఉంది.

## రెవంత్ రెడ్డి సవాల్ విసిరింది కేటీఆర్‌కు కాదు: మంత్రి సీతక్క

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అర్థం కానట్లుందని మంత్రి సీతక్క అన్నారు. అసెంబ్లీలో చర్చకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరింది కేటీఆర్‌కు కాదని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అని ఆమె స్పష్టం చేశారు.

ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ చర్చకు రావాలని సీతక్క డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఇప్పటికే చచ్చిపోయిందని, కేటీఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లెలు కూడా అంగీకరించడం లేదని ఆమె అన్నారు. కేటీఆర్ తమ నాయకుడే కాదని కవిత ఒక ఇంటర్వ్యూలో చెప్పారని సీతక్క గుర్తు చేశారు.

## డీఎస్పీ సమయస్పూర్తిపై ప్రశంసలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 6:** శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరులో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ సద్దుమణిగేలా సమయసూర్తిగా వ్యవహరించిన డీఎస్పీ రామాంజి నాయక్ పట్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం రెండు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తి మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి ఇంటిపై కొందరు వ్యక్తులు రాళ్లు రువ్వి ఘర్షణ వాతావరణం సృష్టించిన సంగతి విధితమే. ఘర్షణ మరింత తలెత్తకుండా డి.ఎస్.పి రామాంజి నాయక్ ఆందోళనకారులను శాంతింప చేసేలా ప్రయత్నాలు చేశారు. ఆందోళన కారులందర్నీ అక్కడి నుంచి పంపించివేయడంలో కృషి చేశారు. మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డిని కూడా ఆ ప్రాంతం నుండి బయటికి తీసుకువచ్చి కారులో నంద్యాలకు పంపించి వేశారు. డీఎస్పీ రామాంజి నాయక్ ఈ విషయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకపోయి ఉంటే పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారి ఉండేదని మండలంలోని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాముతో పాటు పోలీస్ సిబ్బంది సైతం శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో సమయసూర్తిగా వ్యవహరించారని పలువురు ప్రశంసిస్తున్నారు.

## తల్లికివందనంతో చరిత్ర సృష్టించిన నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు

**తెలుగునాడు విద్యార్థి సమైక్య నాయకులు**



**ఆదోని పల్లె వెలుగు జూలై 5.** ఈ రోజు తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టి ఎన్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం పథకం ద్వారా అక్షరాల 8,745 కోట్ల రూపాయల ను 67,27,000 విద్యార్థుల తల్లుల అకౌంట్ లో జమ చేస్తూ లక్షలాది విద్యార్థుల కు ఊరటనందించారు.గత ప్రభుత్వం లో కేవలం 36 లక్షల మందికే అమ్మ ఒడి అందిస్తే నేడు కూటమి ప్రభుత్వం 67 లక్షల మందికి అందించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్, విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్ టి ఎన్ ఎస్ ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు జిల్లా అధికార ప్రతినిధి బోయ తేజ ఆదోని నియోజకవర్గ అధ్యక్షులు బెస్త జయసూర్య ప్రధాన కార్యదర్శి బల్లెకల్లు సూర్య మరియు విద్యార్థినులు పాలాభిషేకం నిర్వహించి కుటుంబం లో ఎంత మంది విద్యార్థులు ఉన్న అందరికి ఈ పథకం అమలు చెయ్యడం తో హర్షం వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరి 66వ జన్మదినం పురస్కరించుకుని విద్యార్థులు కేకు కట్ చేసి జన్మదినాన్ని జరుపుకున్నారు. అనంతరం కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చెయ్యనటువంటి కార్యక్రమాలు చేస్తూ విద్య వ్యవస్థ ను బలోపేతం చేస్తూ కేజీ నుండి పీజీ దాకా అనేక సంస్కరణలు చేపడుతూ రాష్ట్రం లో విద్యార్థి యువజనలు ఆనందంగా ఉన్నారని తెలిపారు.మెగా డిఎస్సీ విడుదల చేస్తూ మరియు టాటా, విప్రో, ఇనోసీస్,ఎల్జీ,ఇలా అనేక కంపెనీల ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పనలో భాగంగా యువత కు ఉపాధి అవకాశాలు కల్పించే బృహత్కర సంకల్పం ప్రభుత్వంపూనుకుంది.దార్శనికుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచం లో ఆంధ్ర ప్రదేశ్ ను మేటి స్థానం లో నిలపెడతారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆదోని నియోజకవర్గ టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు రవి కుమార్,

నూర్,శశి,వికాస్ రఘు,మౌనేష్, ఖదీర్,రసూల్,మనోజ్,ధనుంజయ,ఆకాష్ మరియు టి ఎన్ ఎస్ ఎఫ్ మహిళా కమిటీ నాయకురాలు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ అధికారులు తనిఖీ



**సి బెలగల్ పల్లె వెలుగు జులై 4** విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ అధికారిని చౌడేశ్వరి ఆదేశాల మేరకు సి బెళగల్ మండలంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికతనికి చేసిన అధికారులు బెలగల్ మండలంలోని ఓం శ్రీ మురళి సాయి ఏజెన్సీ దుకాణంని విజిలెన్స్ అధికారులు కే పవన్ కుమార్ (సీఐ) విజిలెన్స్ మండల అధికారి విశ్వనాథ్ మరియు వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు శ్రీ మురళి సాయి ఏజెన్సీ దుకాణంలో 78 బస్తాలు యూరియా 87 బస్తాల 20.20.0.13 ( ఫ్యాక్ట్ ) ఎరువులను సీజ్ చేశారు విజిలెన్స్ అధికారులు దీని విలువ 1,33,887/- రూపాయలు అని తెలిపారు అదేవిధంగా ఓం శ్రీ నాగ సాయి ఏజెన్సీ దుకాణంలో పలు రిజిస్టర్లు పరిశీలించి 45 బస్తాల యూరియా 20.20.0.13 బస్తాలను సీజ్ చేశారు దీని విలువ 58, 500 రూపాయలు ఉంటుందని వ్యవసాయాధికారులు తెలిపారు వ్యవసాయ అధికారి మరియు విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన పురుగు ఎరువు మందులను ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువగా అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకొని బడునని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు డీలర్ సోదరులు పాల్గొన్నారు

## వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ సోదరుడు నేహాల్ మోదీ యూఎస్ లో అరెస్ట్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రూ.13,578 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణం కేసులో భారత దర్యాప్తు సంస్థలకు భారీ విజయం లభించింది. ఈ కేసు సూత్రధారి, పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడు నీరవ్ మోదీ సోదరుడు నెహాల్ మోదీని అమెరికా అధికారులు అరెస్ట్ చేశారు.

## రాచమల్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి తెలుసుకొని మాట్లాడాలి అని జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళి పేర్కొన్నారు.

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూలై 5** నందిని క్లాత్ మార్కెట్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ నాయకులు మాదాస మురళి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి తన ఉనికిని కాపాడుకునేందుకే పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారే తప్ప అందులో ఏ నిజాలు లేవన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ లకు కేటాయించిన నిధులను నిర్వీర్యం చేసి పంచాయతీ పరిధిలోని పల్లెలను అభివ ృద్ధి కాకుండా అనగదొక్కితే పవన్ కళ్యాణ్ ఆ శాఖ మంత్రి ఆయన వెంటనే పల్లె పండుగ అనే పేరుతో 13300 పైగా పంచాయతీలకు 4500 కోట్లు విడుదల చేసినా ఘనత కూటమి ప్రభుత్వం కి చెందుతుందన్నారు. తన కుటుంబం శ్రేయస్సు ముఖ్య ము కాదని ప్రజా శ్రేయస్సు కొరకు అని తాను అడవి బాట పట్టి సమస్యలు తీర్చిన ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. గత ప్రభుత్వంలో పూర్తి మధ్య నిషేధం అంటూ, సంవత్సరానికి జాబ్ క్యాలెండర్, పింఛన్లు పెంచుతామంటూ, మోసం చేసిన ఘనత ఒక వైఎస్ఆర్సిపి పార్టీ దే అని రాచమాలు కు తెలియదా అన్నారు. ప్రొద్దుటూరు లో ఏ సందు బంకులో అయినా తమ గుట్కా ప్యాకెట్, మట్కా బిటర్, క్రికెట్ బుకీ వంటి వ్యాపారాలు ఎవరి కనుసన్నుల్లో జరిగాయో ప్రొద్దుటూరు ప్రజలకు తెలుసు అని అందుకు ఎన్నికల్లో తగు తీర్పునిచ్చారన్నారు. అమ్మ ఒడి పేరుతో కుటుంబంలో ఒకరికి ఇస్తే తల్లికి వందనం అంటూ కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి అమౌంట్ కేటాయించిన ఘనత కూటమి దే అన్నారు. ఇప్పటికైనా రాచమల్లు సంజీవం గురించి తెలుసుకొని మాట్లాడాలని హితావు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ సంధ్య, నాయకులు సంజీవ్, హరీష్, బాల పెద్దన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు




## వేంపల్లిలో గత వైసీపీ ప్రభుత్వంలో ప్రారంభించి ఆగిపోయిన రోడ్డు పనులను...

**వేంపల్లి పల్లె వెలుగు జూలై 5** కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలన చేసిన రాజ్యసభ మాజీ సభ్యులు నర్రెడ్డి తులసిరెడ్డి.. అనంతరం కొబ్బరి చెట్టు నాటి నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు.. పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. రాజ్య సభ మాజీ సభ్యులు తులసి రెడ్డి కామెంట్స్.. వేంపల్లి లో పారిశుద్ధ్యం పడకేసింది, అభివ ృద్ధి అటకెక్కింది.. వైయస్ జగన్ రెడ్డి ని నెక్స్ట్ ఎన్నికలలో ఇంటి కి పంపడం ఖాయం.. కూటమి సర్కార్ కు ఇదే హెచ్చరిక అంటూ తులసిరెడ్డి అల్టిమేటం. పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి కామెంట్స్ గత వైసిపి ప్రభుత్వం లో వేంపల్లిలో రోడ్డు పనులను ప్రారంభించారు... కూటమి ప్రభుత్వం నాయకులకు భయపడి కాంట్రాక్టర్ రోడ్డు పనులను ఆపివేశాడు.. కమిషన్ల కోసం కక్కుర్తి పడి రోడ్డు పనులు జరగకుండా కూటమి నాయకులు చేస్తున్నారు.. కొబ్బరికాయ కొట్టి కూటమి నాయకులు రోడ్డు పనులను ప్రారంభించారు..



**రోడ్డు వేయడం మరిచారు..** అందుకు నిరసనగా టెంకాయ చెట్టు నాటి నిరసన తెలుపుతున్నాం.. అటు ఇటు తిరిగేటప్పుడు టెంకాయ చెట్టును చూసి రోడ్డును పూర్తి చేయాలన్న ఆలోచన కూటమి నాయకులకు రావాలి. ఇప్పటికైనా కూటమి నాయకులు త్వరగా రోడ్డు పనులను పూర్తిచేయాలి.

ఈ కార్యక్రమములో వేంపల్లి మండల అద్యక్షులు రామక ృష?, చక్రాయపేట మండల అద్యక్షులు రామాంజనేయులురెడ్డి, వేముల మండలాధ్యక్షులు వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం,రమేష్,వేమా రాజా,బద్రీనాథ్,నాగరాజ,రాఘవయ్య,ఉత్తన్న, అమర్నాథ్ రెడ్డి, మాబు, కాసిం, గంగాధర్ రెడ్డి,ద్వారకానాథ్ రెడ్డి,నరేంద్ర,ఆంజనేయలు నాయక్,సాయి తదితరులు పాలుగొన్నారు

## బి. ఎడ్, లా విద్యార్థులకు తరగతులే నిర్వహించకుండా, పరీక్షలేలా నిర్వహిస్తారు..???

### - వైవియు అధికారులకు ఆ కళాశాలల పై ఎందుకంత ప్రేమా...!!!

**కడప ఇన్చార్జ్ పల్లె వెలుగు జూలై 5** - అధ్యాపకులు వుండరు, తరగతులు నిర్వహించకున్న ఆయా కళాశాలకే మద్దతుగా వున్నా వర్సిటీ అధికారులు... -పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు, న్యాయ వ్యవస్థ ను కాపాడే బి. ఎడ్, లా కళాశాలల పరిస్థితి ఇంత దారుణమా...!!! -బి. ఎడ్, లా కళాశాల పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే పరీక్షల పర్యవేక్షణంటూ అధికారుల నటనలు మానుకోవాలి.. ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ - వైవియు పరిపాలన భవనం వద్ద ఆందోళన.... యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బి. ఎడ్, లా కళాశాల విద్యార్థులకు తరగతులు నిర్వహించకండానే పరీక్షలు ఎలా నిర్వహిస్తారని %=ాఖీ% రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ ప్రశ్నించారు... శనివారం వైవియు పరిపాలన భవనం ఎదుట %=ాఖీ% ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి. ఎడ్ కళాశాలలో అధ్యాపకులు వుండరు, తరగతి గదులు వుండవు ల్యాబ్ లు వుండవు, కొన్ని కళాశాల అయితే ఒక గదిలో విద్యార్థుల సర్టిఫికెట్స్ పెట్టుకొని, అక్కడే అడ్మిషన్స్ చేసుకుంటూ అదే కళాశాలగా చెప్పుకొంటారు.. కొన్ని కళాశాలకైతే బోర్డు కూడా ఉండదు... కానీ లక్ష్యాలాది రూపాయలు ఫీజుల పేరుతో విద్యార్థులను దోపిడీ చేస్తున్నారన్నారు. ఇంకా లా కళాశాల వైవియు పరిధి రెండు ఉండగా రెండింటిలో అడ్మిషన్స్ మాత్రమే చేసుకుంటారు, అధ్యాపకులు వుండరు, తరగతులు జరగవు, ఒక ప్రిన్సిపాల్, ఒక క్లర్క్ ఉంటాడు, వాళ్ళే యాజమాన్యం కు లక్ష్యలాది రూ. ఫీజులు వాసులు చేసి ఇస్తారు... ఇలా బి. ఎడ్, లా కళాశాల పరిస్థితి దారుణంగా ఉంటే, పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును తెర్చిదిద్దే బి. ఎడ్ విద్యను, న్యాయ వ్యవస్థను కాపాడే న్యాయ విద్యా ఇలా అదోగతి లో ఉంటే, ఆయా కళాశాలలకు గుర్తింపు ను ఇచ్చే వర్సిటీ అధికారులు ఇదంతా తెలిసి నటన చేస్తున్నారా అనిపిస్తుందని తక్షణమే దీనిపై అధికారులు స్పందించకుంటే ఇంకా భారీగా ఆందోళనలకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యాక్రంలో ఆర్. ఎస్. ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, నాయకులు సాహిబ్, సమీర్, అర్జున్, మనసుర్, బాబాయ్య తదితరులు పాల్గొన్నారు....




## వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి కొరుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కమలాపురం శాసనసభ్యుడు పూత్త కృష్ణ చైతన్యరెడ్డికి విద్యార్థి యువజన సంఘాల ఐక్య వేదిక నాయకులు వినతి




**కడప ఇన్చార్జ్ పల్లె వెలుగు జూలై 5** గత వైసిపి ప్రభుత్వం 2020లో కడపలో వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, ఢిల్లీలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి లేకుండానే విశ్వవిద్యాలయం కొనసాగుతుండడం ప్రస్తుత వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైనాన్స్ విశ్వవిద్యాలయం ఉపకులపతి విశ్వనాథ కుమార్ తన పోస్టు రెన్యువల్ చేయడంలో ముందుండి సమస్యల పై ఏ రోజు కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మరియు ప్రజాప్రతినిధుల ద ృష్టికి తీసుకెళ్లడంలో విఫలమయ్యారని, సిఓఏ అనుమతి కొరుకు శనివారం కడప నగరంలో పూత్త ఎస్టేట్ లో కమలాపురం శాసనసభ్యుడు పూత్త క ృష? చైతన్యరెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లాలని కోరతూ విద్యార్థి యువజన సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎం.అంకన్న, సుబ్బారాయుడు,జయవర్ధన్,నాగరాజు, నాగేశ్వరావు,మహేష్ లు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం విద్యార్థులు నాలుగు రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు,మొదటి బ్యాచ్ కోర్సు పూర్తి అయిందని వారికి ఎటువంటి సివోఏ ధ్రువపత్రం లేకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని, 2020లో ప్రారంభమైన విశ్వవిద్యాలయం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బామ్మర్ది ఈసీ సురేంద్రనాథ్ రెడ్డిని నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రార్ గా అర్హత లేకపోయినప్పటికీ కొనసాగించారని, ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి కోసమే విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినట్లు ఉందని అన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు లక్షలాది రూపాయలు అభ్యర్థులు దగ్గర నుండి తీసుకొని భర్తీ చేశారన్నారు. విద్యార్థులకు న్యాయం చేసే విధంగా ఢిల్లీలో ఉన్న కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి పొందేందుకు చర్యలు తీసుకోని రాష్ట్ర ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## ప్రొద్దుతిరుగుడు పంటలో పొలంబడి శిక్షణా కార్యక్రమము

**ముద్దనూరు పల్లె వెలుగు జూలై 5** రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతులను అనుసరించే విధంగా శిక్షణ అందించడమే పొలం బడి ఉదేశ్యం. రైతులను పంట సాగులో శాస్త్ర వేత్త( నిషా?తులు) గా స్వయం శక్తితో సలహాలు పాటించి పంటలు పండించే విధంగా తీర్చి దిద్దడమే పొలం బడి కార్యక్రమము ఉద్దేశ్యం అన్న వ్యవసాయ అధికారి. మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి. ముద్దనూరు మండలంలోని రాజుగురువాయపల్లె గ్రామంలో ప్రొద్దుతిరుగుడు పంటలో పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 30 మంది రైతులను ఎంపిక చేసి వారికి 14 వారాల పాటు , వారం వారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధంగా తీర్చి దిద్దనున్నట్లు తెలిపారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి,సేంద్రియ పద్ధతులను అనుసరించే విధంగా ,పంట సాగులో మేలైన యజమాన్యపద్ధతులను పాటించే విధంగా రైతులకు వివరిస్తామని తెలిపారు. ప్రతి రైతును పంట సాగులో పూర్తి అవగాహన కల్పించి నిషా?తులుగా (శాస్త్రవేత్త)గా తయారు చేయడమే పొలం బడి కార్యక్రమము యొక్క ఉద్దేశ్యం అన్నారు. రైతులకు ముందుగా గ్రామ సభ ఏర్పాటు చేసి తదుపరి క్షేత్ర స్థాయిలో పంట సాగును పరిశీలించి మిత్ర పురుగులు ,శత్రు పురుగుల ఉనికిని గుర్తించే విధంగా అవగాహన కల్పించిట్లు ఏవో తెలిపారు. వేప నూనె వాడకం గురించి వివరించారు. రసం పీల్చే పురుగుల ఉధ ృతిని గమనించి వాటి నివారణ మార్గాలు తెలిపి పసుపు రంగు, బ్లూ రంగు జిగురు అట్టలను అమర్చుకోవాలి అన్నారు. రసం పీల్చే పురుగుల నివారణకు వేప నూనె 5 యమ్.యల్.ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అన్నారు. పురుగుమందుల వాడకం తగ్గించే విధంగా రైతులకు తగిన సూచనలు అందించారు. పచ్చపురుగు ఉధ ృతి భారీ నుండి పంటను రక్షించుకోవడానికి ఎకరానికి 8 చొప్పున పక్షి స్థావరాలను ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యమ్ పి ఈ ఓ యమ్ జ్యోతి, పక ృతి వ్యవసాయ విభాగం యల్.1 ఆర్.సుధ,పొలం బడి లో ఎంపిక చేసిన గ్రామ రైతులు పాల్గొన్నారు.



## నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాండ్‌గా నిర్వహించిన ప్రీ-ప్రైమరీ పేరెంట్స్ ఒరియెంటేషన్ సెషన్




**నంద్యాల ప్రతినిధి:: జులై 05 (పల్లె వెలుగు)** నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ప్రీ-ప్రైమరీ పేరెంట్స్ ఒరియెంటేషన్ సెషన్‌ను జూలై 5న అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ మోమీన్ ఫరాయతుల్లా తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రాథమిక విద్యా దశలో పిల్లలకు సరైన మార్గదర్శకత్వం ఎంత ముఖ్యమో వివరించారు. పాఠశాలలో అమలు చేస్తున్న మాంటెసరి బోధన విధానాలు, నెలవారీ విద్యా అభివ ృద్ధి కార్యకలాపాలు, పిల్లల సమగ్రాభివ ృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఉపాధ్యాయులు, తరగతి క్రమం, బోధన విధానాలు, భాషా అభివ ృద్ధి, గణిత పునాది, సామాజిక నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమాలపై తల్లిదండ్రులకు వివరించారు. తల్లిదండ్రులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పాఠ శాలలో పిల్లలపై చూపించే శ్రద్ధ భోధనా విధానం తరగతి గదులు చాలా బాగున్నాయని ప్రశంసించారు. కార్యక్రమం అనంతరం పిల్లల తరగతుల సందర్శన ఏర్పాటు చేయబడింది. ఈ ఒరియెంటేషన్ సెషన్ ద్వారా పాఠశాల మరియు తల్లిదండ్రుల మధ్య బలమైన అనుబంధం ఏర్పడుతుందని, రాబోయేరోజుల్లో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.



## వివాహిత మహిళపై వేధింపులకు, అదనపు కట్నం కోసం మరియు కులం పేరుతో దూషించినందుకు కేసు నమోదు.

**రుద్రవరం.పల్లె వెలుగు :** మహిళను అదనపు కట్నం కోసం వేధించినందుకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం రుద్రవరం కు చెందిన ఒక వివాహిత మహిళ ఆళ్లగడ్డ కు చెందిన వ్యక్తి తో వాళ్ల తల్లి దండ్రుల అంగీకారం లేకుండా ప్రేమించి కులాంతర వివాహం చేసుకొనగా, ఆ తర్వాత వ్యక్తి తరపున తల్లిదండ్రులు బంధువులు పెళ్లికి ఒప్పుకోకుండా అయిష్టాన్ని వ్యక్తపరిచినట్లు పెళ్ళి చేసుకున్న భర్త కూడా వాళ్ల తల్లిదండ్రుల మాట విని, ఆమె భర్త మరియు అందరు కలిసి వేధింపుల గురిచేసి కులం పేరుతో దూషించినట్లు అదనపు కట్నం తెస్తేనే సంసారం చేయించుకుంటామని చెప్పినట్లు దీంతో సదరు మహిళ మానసికంగా , శారీరకంగా ఇబ్బందిపడి రుద్రవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## రెవెన్యూ సిబ్బందికి మెడికల్ క్యాంపు

**గూడూరు పల్లె వెలుగు జూలై 5** గూడూరు మండలంలోని శనివారం నిజం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (యన్ ఐఎంఎస్) హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు సిబ్బందికి మెడికల్ క్యాంపు నిర్వహించారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వయసును బట్టి వ్యాయామం యోగ తప్పనిసరి అన్నారు ఎక్కువగా కూరగాయలు ఆకుకూరలు తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేష్ నాయక్ డిప్యూటీ తాసిల్దార్ ధనుంజయ ఆర్ఎస్ డిప్యూటీ తాసిల్దార్ లోకేష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సందీప్ నాయక్ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు వీఆర్వోలతోపాటు రెవెన్యూ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు



## ఆలస్యముగానైన గేట్ల మరమ్మత్తులను పూర్తిచేసిన జల వనరుల శాఖ అధికారులకు అభినందనలు. బొజ్జ దశరథరామిరెడ్డి.



**పల్లె వెలుగు నంద్యాల.** నీళ్ళు లేనప్పుడు చేపట్టవలసిన మరమ్మత్తులకు నీళ్ళు వదిలే ముందర నిధులు విడుదల చేసిన ప్రభుత్వానికి, ఆలస్యంగానైనా గేట్ల మరమ్మత్తులను పూర్తి చేసిన జలవనరుల శాఖ అధికారులకు రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందరరేగా నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ శ్రీశైలం రిజర్వాయర్ నుండి సుమారు 15 రోజుల ముందే నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు తీసుకొనే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో నీటిని తీసుకునే అవకాశాన్ని రాయలసీమ కోల్పోయిందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాయలసీమలో ఖరీఫ్ లో పంటలు సాగ చేసిన సుమారు 25 వేల నుండి 30 వేల ఎకరాల దున్నివేసిన దుస్థితి కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమకు కీలకమైన పోతిరెడ్డిపాడు గేట్ల నిర్వహణకు 15 లక్షల రూపాయలు (15 కోట్ల రూపాయలు కాదు), బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ గేట్ల మరమ్మత్తులకై 12.5 లక్షల రూపాయల (12.5 కోట్ల రూపాయలు కాదు) నిధులు వెచ్చించి గేట్ల మరమ్మత్తులు చేయడానికి సుమారు ఐదు నెలల సమయం పట్టిందనీ, ఆలస్యంగానైనా ప్రజల ఆకాంక్షలను గుర్తించి, చిన్న, చిన్న సాధారణ ప్రాజెక్టు గేట్ల నిర్వహణ పూర్తి చేసి రేపటి నుండి పోతిరెడ్డిపాడు నుండి నీటి విడుదల చేయడానికి సిద్ధమవుతున్న ప్రభుత్వానికి బొజ్జా అభినందనలు తెలిపారు.

## ప్రభాస్ మాకు సాయం చేశారన్న వార్తల్లో నిజం లేదు: ఫిష్ వెంకట్ భార్య

ప్రముఖ హాస్యనటుడు ఫిష్ వెంకట్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో, ఆయనకు అగ్ర నటుడు ప్రభాస్ ఆర్థిక సాయం చేశారంటూ వస్తున్న వార్తలను ఆయన కుటుంబం ఖండించింది. ఆ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని వెంకట్ భార్య సువర? స్పష్టం చేశారు.

గత వారం రోజులుగా ఫిష్ వెంకట్‌కు హైదరాబాద్ బోడుప్పల్‌లోని ఆర్‌బీఎం ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఆయన శరీరంలో ఇన్ఫెక్షన్ తీవ్రంగా ఉందని, డయాలసిస్‌తో వైద్యం అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. ఆయన కోలుకోవాలంటే తక్షణమే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయాలని, అందుకు దాదాపు రూ.50 లక్షల వరకు ఖర్చవుతుందని వారు స్పష్టం చేశారు.

# జూలై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**గూడూరు పల్లె వెలుగు జూలై 4** కార్మికులను బానిసలుగా మార్చే కార్మిక కోడ్లను రద్దు చేయాలని, కోరుతూ జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు పిలుపునిచ్చారు, గూడూరు సిఐటియు మండల కమిటీ సమావేశం గూడూరు లోని సిఐటియు కార్యాలయంలో డివిజన్ కార్యదర్శి జే,మోహన్ అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మధ్య భావోద్వేగాలలో కులాల మధ్య మతాల మధ్య భేదాభిప్రాయాలను సృష్టిస్తూ దేశ ఐక్యతను దెబ్బతీస్తున్నారని తెలిపారు, దేశంలో అవినీతి పెరిగిపోయిందని గత కాంగ్రెస్ ప్రభుత్వము అవినీతి అక్రమాలకు పాల్పడుతూ నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తూ దేశ ఐక్యతను విచ్చిన్నం చేస్తుందని 2014 ఎన్నికల ముందు కార్పొరేట్లతో కలిసి విస్తారంగా ప్రచారం చేసిన బిజెపి అధికారంలోనికి వచ్చిన తర్వాత ఎవరు చేయలేనంత అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను దేశం కోసం ధర్మం కోసం అని భక్తి పేరట భావోద్వేగాలకు గురిచేస్తూ ప్రజల దృష్టిని పక్క దారిని పట్టిస్తున్నదని, పెద్ద నోట్ల రద్దు,%+రూ%,ఒకే దేశం,ఒకే భాష,ఒకే సంస్కృతి ని మొదలుపెట్టి,దేశ సంపదను అంబానీ,అదానిలకు అప్పనంగా అప్పజెపుతుందని విమర్శించారు, కార్పొరేట్లకు ప్రభుత్వ సంస్థలను అప్పజెపడమే కాకుండా ప్రజలపై అనేక రకాల భారాలు వేస్తూ ప్రజలను అప్పులపాలు చేస్తూ మానసిక ధైర్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపారు, బ్రిటిష్ వాడి కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడి దారులకు కార్పొరేట్లకు దోచుకోవడానికి అడ్డంగా ఉన్నాయని రోజు రోజుకు కార్మిక చట్టాలను తూట్లు పొడుస్తూ కార్మిక కోడ్లను కార్మికులకు తెలియకుండానే అమలు చేస్తున్నారని అన్నారు, అంగన్ వాడి,ఆశ వర్కర్స్, వివో ఏ, ఆర్ పి, వీఆర్ఏ, హెల్త్ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వకుండా పని ఒత్తిడి పెంచి ఉద్యోగాలు వదిలి పారిపోయే విధంగా ఒత్తిడి చేస్తున్నారని, హమాలి కార్మికులు అసంఘటిత కార్మికులు అనేక సంవత్సరాల నుండి సంక్షేమ బోర్డు కోసం పోరాటం చేస్తున్న పట్టించుకోకపోగా వారిపైనే నిర్బంధాలను విధిస్తూ పని హక్కు లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లు అమలులో రాష్ట్ర కూటమి ప్రభుత్వం అన్ని రాష్ట్రాల కన్నా ముందు ఉన్నదని, రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో మంత్రులు 10 గంటలు పని విధానాన్ని అమలు చేయాలని తీర్మానించడం లేబర్ కోడ్ ల అమలులో ఇదొక భాగమని రాష్ట్ర కూటమి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ కార్మికుల కడుపు కొట్టడానికి చూస్తున్నదని లేబర్ కోడ్ల అమలు చేస్తే కార్మిక ఉద్యమాలు మరింత పెరుగుతాయని, రాబోవు రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికులు తగిన బుద్ధి చెబుతారని, వారన్నారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను రద్దుచేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని అన్నారు, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగానే జులై 9న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చా ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు గుంటప్ప, మండల నాయకులు వెంకటేశ్వర్లు, దానమన్న, హమాలి కార్మికులు భూత రామాంజనేయులు, గజ్జలన్న, ఆర్ పి ఉద్యోగుల సంఘం నాయకులు భారతి, పార్వతి, ప్రభావతి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకుడు శాంతన్న, తదితర కార్మికులు పాల్గొన్నారు

## "నంద్యాల పట్టణంలోని 9వ వార్డు గుడిపాటిగడ్డ నందు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ".



**పల్లె వెలుగు నంద్యాల.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏడాది పాలన విజయాలను వివరిస్తూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నంద్యాల 9 వార్డు లో వార్డు టిడిపి ఇంచార్జ్ చెన్నం శెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ తో కలిసి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి జరుగుతున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి సురేష్ , కామిని మల్లికార్జున , సింహాద్రి ,సురేష్ బాబు ,పెద్ద మురళి ,శంకర్ ,మాచా సురేష్ ,బోయ రామకృష? , మిడత మురళి తదితరులు తెలుగుదేశం నాయకులు వార్డు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చెట్లు నరికివేత పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి...

**ఎటువంటి పర్మిషన్ లేకుండా చెట్లను నరికి వేయచ్చా.. వెల్లాల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చెట్ల నరికివేత పై మండల రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి... రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్...**



**రాజుపాలెం పల్లె వెలుగు జూలై 5** కడప జిల్లా రాజుపాలెం మండలం వెల్లాలా అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తొలిశమ్మ మేడం గారు ఎటువంటి పర్మిషన్ లేకుండా వాల్టా చట్టం పాటించకుండా స్వయంగా హాస్టల్ పరిధిలో ఉన్న చెట్లను నరికి అమ్మిన విషయం పైన పూర్తి స్థాయిలో మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో గారు చర్యలు తీసుకొని విచారణ జరపాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటన తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రకృతికి అనుగుణంగా పెరిగిన చెట్లను, అన్యాయంగా వారి ఆదాయం కోసం ఎటువంటి వాల్టా చట్టం ప్రకారం సంబంధిత అధికారులకు తెలియపరచకుండా ఎటువంటి పర్మిషన్ తీసుకోకుండా చెట్లను నరికి అమ్ముకోవడం చాలా దుర్మార్గమైన విషయం అని వారు విమర్శించారు, ఈ విషయంపై మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో గారు చర్యలు తీసుకొని విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, అదేవిధంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జూన్ నెలలో 6 నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల అయింది అయితే చాలామంది విద్యార్థులు అంబేద్కర్ గురుకుల పాఠశాల వెల్లాల నందు అప్లై చేసుకున్నారు అయితే ఎలిజిబులిటీ ఎగ్జామ్ పెట్టినారు ఇంతవరకు విద్యార్థుల తల్లిదండ్రులకు మీ పిల్లలకు ఇన్ని మార్క్స్ వచ్చినాయని అవి డిస్ప్లే చేయకుండా అవి ఏమీ తెలియపరచకుండా ఓన్లీ సీట్లు అలాట్మెంట్ చేయడం అంతర్యమేమని సీట్లను కేటాయించడంలో అవినీతి అక్రమాలు పాల్పడుతూ సీట్లను అమ్ముకుంటున్నారని వారు విమర్శించారు, అంబేద్కర్ గురుకుల పాఠశాలల డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ డిసిఓ గారిపై జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకొని ఎంట్రన్స్ ఎగ్జామ్స్ ఆన్లైన్లో పెట్టాలని వాటిని ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే కరెక్షన్ చేసే విధంగా చర్యలు తీసుకుని విద్యార్థులకు సంబంధించిన మార్క్స్ వివరాలు ఆన్లైన్లో విడుదల చేయాలని ఈ విధంగా చేస్తేనే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ఆఫ్లైన్ ద్వారా ఎగ్జామ్స్ కండక్ట్ చేయడం రకరకాల సమస్యలు తలెత్తుతూ అక్రమాలకు పాల్పడుతూ ఆయా గురుకులాల ప్రిన్సిపల్స్ సీట్లు అమ్ముకుంటున్నారని వారు విమర్శించారు, ఇటువంటి అవినీతి అధికారుల పైన జిల్లా కలెక్టర్ గారు చొరవ చూపి విధుల నుండి తొలగించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం

# పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి

## స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలనీ విద్యుత్ ఏడికి వినతి




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 5**సీపీఐ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ఎమ్మిగనూరు సిపిఐ ఆధ్వర్యంలో శనివారం రోజున విద్యుత్ కార్యాలయం ముందు ధర్నాకర్ కం చేపడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న, సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై మోపింది. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నది. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను దారుణంగా మోసగించడమే. గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. ఆదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కాని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారు. గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25ఏళ్ల పాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుంది. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్ష గాని, కనీసం నోరు మెదపడంగానీ చేయడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలనిబీ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై విద్యుత్ పెనుభారాలను వ్యతిరేకిస్తూ ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ నిరసన కార్యక్రమంలో గోనెగండ్ల సిపిఐ మండల కార్యదర్శి శ్రీరాములు, నాయకులు బజారి,దాదావలి జబ్బర్, తిమ్మ గురుడు,వీరేష్, విజేంద్ర, కాజా,దుర్గప్ప,జీవన్,నర్సింలు, వీరాంజిగౌడ్,గోపాల్,ఎల్లప్ప, సుంకన్న,విషు?,షరీఫ్, తదితరులు పాల్గొన్నారు

# చిన్నపిల్లలకు టీకాలు తప్పనిసరి



**జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి:- కే- సుదర్శన్ బాబు**

**శిరివెళ్ళ : పల్లె వెలుగు** –శనివారం నాడు స్థానిక మండల పరిధిలోని గోవిందపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి కె. సుదర్శన్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు టీకా వేయడం ద్వారా వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. టీకాలు శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచి వ్యాధుల బారిన పడకుండా కాపాడుతాయని, పిల్లలకు అనేక వ్యాధుల నుండి రక్షణ కల్పించడానికి భారత ప్రభుత్వము సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నదని తెలిపారు. టీకాలు వేయించుకోవడం సురక్షితము మరియు ప్రభావవంతమైందని తెలిపారు. వేలకు వేలు అనవసరంగా డబ్బులు ఖర్చు పెట్టుకోవలసిన అవసరం లేదని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా టీకాలు వేస్తారని తెలిపారు. ప్రతి గ్రామంలో బుధవారం శనివారంనిర్వహిస్తున్న టీకాల కార్యకమాన్ని గరభేతులు చిన్నపిల్లలు తప్పనిసరిగా వినియోగించుకున్నట్లు చూడాలని సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డికి సూచించారు. నూరు శాతము పిల్లలు టీకాలు వేయించుకునేట్లు నవజాత శిశువు రోగాల బారిన పడకుండా ఉండాలంటే టీకాల తప్పనిసరి అని తెలిపారు. సెషన్ ముందు రోజు లబ్ధిదారుల లిస్టు తయారు చేసుకుని ముందు రోజే తల్లులకు తెలియజేయాలని, సూచించారు. నవజాత శిశువు రోగాల బారిన పడకుండా ఉండాలంటే టీకాలు తప్పనిసరి అని బీసీజీ నుండి టీడీ వరకు అన్ని రకాల టీకాలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బాల్యంలో వేసిన టీకాల కారణంగానే మశూచి పోలియో వ్యాధుల నుండి మానవాళి విముక్తి అయిందని దేశవ్యాప్తంగా బాలలకు టీకాలు వేయడం ద్వారా 15 కోట్లకు పైగా చిన్నారుల మరణాలను నివారించడం సాధ్యమైంది అని తెలిపారు. చివరిగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు టీకాలు వేయించడం తప్పనిసరి అని పిల్లల సమగ్ర భవిష్యత్తు కోసం టీకాలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు. తదనంతరము సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ 100 శాతము టీకాలు అందేటట్లు బుధ శనివారాల్లో సెషన్స్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి రామ్మోహన్ రెడ్డి ఆరోగ్య విస్తరణ అధికారి జగదీష్ మరియు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతన్నల ఆభున్నతికోసం కృషిచేస్తున్నాం.

## ఆంగ్రూ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మీ..

**మహానంది, పల్లె వెలుగు** ప్రాంతాన్ని బట్టి శాస్త్రీయపరంగా వినూత్న వంగడాలను సృష్టించి రైతన్నల ఆభున్నతికోసం కృషిచేస్తున్నామని ఆంగ్రూ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్. శారదాజయలక్ష్మీ పేర్కొన్నారు. శనివారం మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో జరిగే వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడారు.దేశంలోనే ఆచార్య ఎన్ఎజీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రథమంగా జాతీయ విద్యావిధానంలో వ్యవసాయ విద్యాబోధనను చేయిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డీల్టిక్ లేటెస్ట్ యాప్ ద్వారా డ్రోన్, మిషనరీతోపాటు అన్ని రకాల టెక్నాలజీలను ఉపయోగించేలా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కొత్త టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు పంటల ప్రాసెసింగ్, నిల్వ, మార్కెటింగ్ వంటి పలురకాల అంశాల్లో శిక్షణలను సైతం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మనం కనుగొన్న స్వర? రకం బీపీటీ 5204లో రోగాలను తట్టుకునే పరిశోధనలను ఐఏఆర్ఎస్ఐ (ఇండియన్ అగ్రి రీసర్చ్ ఇన్స్టూట్) ఢిల్లీ శాస్త్రవేత్తలు కనుగొన్నారని వివరించారు. విశ్వవిద్యాలయం తరుపున రూ.6.50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లుగా తెలిపారు. ఈ క్రమంలోనే మహానంది కళాశాలకు ఎస్సీ, ఎస్టీ కింద రూ. 38 లక్షలు, రూ. 55 లక్షలు పరీక్షల నిర్వహణా భవన నిర్మాణానికి విడుదల చేసినట్లుగా వివరించారు. రూ.2.50 కోట్ల నిధులు నూతనంగా వసతిగదులు, అవసరమైన భవనాల నిర్మించేందుకోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. కళాశాలకు స్టాఫ్, సాయిల్సైన్స్, ప్లాంట్ బ్రీడింగ్ చదువడానికి పీజీ సీట్లు కూడా సెప్టెంబర్లో ప్రవేశాలు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులకు తగిన రీతిలో వసతులు కల్పించుకోవడానికి అనువైన మార్గాలను ప్రిన్సిపల్ డాక్టర్ వీ. జయలక్ష్మీకి సూచించారు. ఈ సమావేశంలో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ చెరుకూరి శ్రీనివాసరావు, నంద్యాల ఆర్ఎఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ జాన్సన్, ప్రొఫెసర్లు డాక్టర్ ఎల్. విజయభాస్కర్, డాక్టర్ స్వరాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరించాలి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 5** ఎమ్మిగనూరులో భవన నిర్మాణ కార్మికులు పెద్ద పార్కులో సమావేశమై తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు పి. గోవిందు, టైగర్ ఖాజా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కాజా పాషా, జిల్లా నాయకులు మహమ్మద్ మూస మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గతంలో వెలొఫేర్ బోర్డు 1500 కోట్లతో ఏర్పాటు చేశారని తెలియజేశారు. గత వైయస్సార్ ప్రభుత్వం వెలొఫేర్ బోర్డు నిధులను 600 కోట్లు తమ నవరత్న పథకాలకు ఉపయోగించడం వల్ల భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రధానంగా విద్యామంత్రి లోకేష్ యువ గలం పాదయాత్ర సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను రెట్టింపు నిధులతో అమలు చేస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా తెలియజేశారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ లేబర్ కార్డులను, కేంద్ర ప్రభుత్వ ఈశ్రం కార్డులను మంజూరు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు వారి కుటుంబంలో భార్య కాన్పుకు ఇచ్చే 20 వేల రూపాయల నుండి 50 వేల రూపాయలకు పెంచాలని, పెళ్లి కానుకగా ఇచ్చే 50 వేల రూపాయలను లక్ష రూపాయలకు పెంచాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల రూపాయలు, సహజ మరణానికి 5 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. సంక్షేమ బోర్డును పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన నాలుగులెబర్ కోడ్ల వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని వాటిని వెంటనే రద్దు చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోట్ల రద్దుకై జూలై 9 వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెకు భవన నిర్మాణ కార్మిక సంఘం సంపూర?మైన మద్దతు తెలియజేస్తుందని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం జూలై 12వ తేదీన జరుగు సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్ రెహ్మాన్, విజయ భాస్కర్, బందే నవాజ్, ఖాజా హుస్సేన్, ఇస్మాయిల్, నాగరాజు, మౌలాలి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

పల్లె వెలుగు
ఆదివారం 06-07-2025

# వ్యవసాయ విద్యతో అన్ని రంగాల్లో రాణించవచ్చు..






**ఘనంగా వ్యవసాయ కళాశాల దినోత్సవం..**
**ఆంగ్రూ వైస్ ఛాన్సలర్ డాక్టర్. శారదా జయలక్ష్మి..**

**మహానంది, పల్లె వెలుగు** వ్యవసాయ విద్య చదివిన ప్రతి ఒక్కరూ ఏ రంగంలోనైనా సాధించవచ్చునని ఆంగ్రూ వైస్ ఛాన్సలర్ డాక్టర్ శారద జయలక్ష్మి పేర్కొన్నారు.శనివారం మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ వి జయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థుల వార్షిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంగ్రూ వైస్ ఛాన్సలర్ జ్యోతి ప్రజ్వళన చేశారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ..వ్యవసాయ విద్య భారతదేశానికి వెన్నెముక అని, రైతుల కోసం పలు పరిశోధనలు చేసి రైతు సుభిక్షానికి పాటుపడుతూ మంచి ఆహారాన్ని అందిస్తుందన్నారు. విద్యార్థులు శాస్త్రసాంకేతిక విద్యా, విజ్ఞానాన్ని అందుకుంటూనే రైతన్నల అభివృద్ధికి పెనుబాటలు వేయాలన్నారు.భవిష్యత్లో మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి అత్యుత్తమ ప్రయోజకులుగా మారాలని సూచించారు. మేధస్సును పెంచుకుంటూ సాధించిన ఫలితాలను సాటి మనిషికి అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాసిన పుస్తకాలను ఆవిష్కరించారు. క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన న ృత్యాలు, సాంస్క ృతిక ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో డీన్ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్



చెరుకూరి శ్రీనివాసరావు, నంద్యాల ఆర్ఎఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ జాన్సన్, ప్రొఫెసర్లు డాక్టర్ ఎల్. విజయభాస్కర్, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, విద్యార్థులు, పాల్గొన్నారు.

# డిసి ఎం ఎస్ పిఎ సిఎస్ సొసైటీ రైతు కేంద్రం ద్వారా ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి

**యూరియా పంపిణీ,**



**నందవరం పల్లె వెలుగు జూలై 5** నందవరం మండలంలో ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు రాయితీపై యూరియా, ఎరువులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందరరేగా రైతుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాగులో అధునాతన పద్ధతులను వాడి దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, మండల అధ్యక్షులు ఖాసిం వలి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ పుష్పావతి, సహకార సంఘం చైర్మన్ గోపాల్, వ్యవసాయ శాఖ అధికారులు,%ూణ%, ఏవో, ఏఈ నరసింహులు,పాల్గొన్నారు



## పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ ఇర్విన్ విద్యార్థుల ప్రభంజనం




**కల్వకుర్తి జూలై 05 (పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండల పరిధిలోని ఇర్విన్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలోవిద్యార్థులుప్రభంజనంస ృష్టించారు ఈ సాయంత్రం ప్రకటించిన %=+ఖఖు- ×××ు దీూూూ=%, ఫలితాలలో %ూవీ ూు=×్గూఎూ ×=ు×చీ% విద్యార్థులు మహా ప్రభంజనం స ృష్టించారు.. పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకున్న ఇర్విన్ విద్యార్థులు, అదే సూార్తితో రాష్ట్రంలోని అత్యుత్తమ టెక్నాలజికల్ యూనివర్సిటీ అయిన %×××ు-దీూూూ=% క్యాంపస్ కు 8 మంది ఎంపిక అయినారు. రంగారెడ్డి జిల్లా నుంచి బాసర మరియు మహబూబ్నగర్ క్యాంపస్ లకు మొత్తం 59 మంది విద్యార్థులు ఎంపిక కాగా ఒక్క ఇర్విన్ పాఠశాల నుంచే ఏకంగా 8 మంది విద్యార్థులు ఎంపిక అయి( ఇద్దరూ అర్హత గల విద్యార్థులు అప్లై చేసుకోలేదు.. మొత్తం 10) మహా ప్రభంజనం స ృష్టించారు.. మరొక్కసారి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ఇర్విన్ పేరును మారుమోగించారు..

**సెలెక్ట్ అయిన విద్యార్థులలో...** రాజమౌని అశ్విన .మారం సౌమ్యశ్రీ .పాలకూర్ల స్పందన .సామలరమ్యశ్రీ మహమ్మద్ జునేద్ ఆకుతోట స్నోహిత్ఆకుతోట ప్రోహిత్ కేశముని వైష?వి ఉన్నారు.




# ఏకలవ్య పాఠశాల ఆకస్మాత్తుగా తనిఖీ

**జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్**



**వెల్దండ జూలై 5 పల్లె వెలుగు దినపత్రిక** వెల్దండ మండల పరిధిలోని గుండాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియస్ స్కూల్లో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ గారు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టిక మరియు బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్ , బాత్రూం, వాష్ రూమ్ లు, పారిశుద్ధ్య నిర్వహణ మొదలైనవి పరిశీలించి, సంత ృప్తి వ్యక్తం చేసి ప్రిన్సిపల్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ కోడం భాస్కర్, ఉపాధ్యాయులు రీనా,అనీషా, కీర్తి,రాహుల్,పర్వీన్, ఇమాదుద్దీన్, మల్లిక పాల్గొన్నారు.



# తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ (ఎంఏసీ) ఏర్పాటు

**-చైర్మన్ గా ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**
**-కో చైర్మన్ గా పోలోజు పరిపూర్ణాచారి**




2025-2027 కాలానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీని (ఎంఏసీ)రాష్ట్ర శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్ ఏర్పాటు చేశారు. ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చైర్మన్ గా, పోలోజు పరిపూరా?చారిని కో చైర్మన్ గా నియమించారు. ఈ మేరకు 13 మంది సభ్యులతో కూడిన అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర శాసనసభ సంయుక్త కార్యదర్శి సీహెచ్. ఉపేందర్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు. ఈ కమిటీలో ఐతరాజు రంగరావు, బొడ్లపాటి పూర?చంద్రరావు, లక్కడి వెంకట్ రామ్ రెడ్డి, పోలంపల్లి ఆంజనేయులు, ఎం.పవన్ కుమార్, భీమనపల్లి అశోక్, బుర్ర ఆంజనేయులు గౌడ్, సురేఖ అబ్బూరి, మహమ్మద్ నయీం వజాహత్, బసవ పున్నయ్య, ప్రమోద్ కుమార్ చతుర్వేది, సుంచు అశోక్, బి. హెచ్ ఎం.కే గాంధీలను ఈ కమిటీలో మెంబర్లుగా నామినేట్ చేయబడ్డారు.

# రోడ్డు విస్తరణ పనులు చేస్తుండగా తవ్వకాలలో బయటపడ్డ ఈదమ్మ తల్లి విగ్రహము



**అమ్రాబాద్ జూలై 5 (పల్లె వెలుగు దినపత్రిక):** అమ్రాబాద్ మండల పరిధిలోని తొవ్వకాలలో బయటపడ్డ ఈదమ్మ తల్లి విగ్రహం అమ్రాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ చివర మెయిన్ రోడ్డు పై మన పూర్వీకులు చెప్పినట్టుగా ఈదమ్మ దేవాలయం వద్ద రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించిన సందరరేగా అక్కడ ఈదమ్మ తల్లి విగ్రహము బయటపడడం జరిగింది గ్రామస్తులు హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి అభిషేకము చేసి ప్రస్తుతానికి అక్కడే తాత్కాలికంగా ఏర్పాటు చేయడం జరిగింది రోడ్డు విస్తరణ పనులు అవ్వగానే అక్కడే దేవాలయ నిర్మాణాన్ని చేపట్టాలని రోడ్డు విస్తరణ అధికారులను గ్రామస్తులు కోరుచున్నారు

# వినూత్న అగ్రిటెక్ వారి నాణ్యత మైన ఉత్పత్తులు భూమికి బలం రైతుకు లాభం




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 5** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, ఎమ్మిగనూరు మండలంలోని ఎర్రకోట, కడిమెట్ల గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించార సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూావీ% లింగన్న, %ూా% శేఖర్ %ఖ% కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్న 16వ వార్డు అధ్యక్షులు దాదాసాహెబ్

**యూనిట్ ఇన్చార్జి వార్డు ప్రధాన కార్యదర్శి కేఎండి ఫారుక్**



**బెంగళూరు పల్లె వెలుగు జూలై 5** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని 16 వ వార్డులోఎమ్మిగనూరులో శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ. లో భాగంగా ప్రతి ఇంటికెళ్లి కరపత్రాలు ఇచ్చికూటమి ప్రభుత్వం అందించిన అభివ ృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలతో వారి సమస్యలు అడిగి వారు లబ్ది పొందిన పలు సంక్షేమాలు అలాగే వారికిమరిన్నీ అభివ ృద్ధి ఫలాలు అందించే దిశలో ఏడాది లో జరిగిన సూపరి పాలన తొలి అడుగు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ని 16 వార్డు లో పర్యటించి ఏడాది కూటమి ప్రభుత్వం లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ . రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన అభివ ృద్ధి పై ప్రజల నుండి స్పందన లో ఇది మంచి ప్రభుత్వం అని వార్డు ప్రజలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో 16 వార్డు అధ్యక్షులు దాదా సాహెబ్. యూనిట్ ఇంచార్జ్ . వార్డు ప్రధానకార్యదర్శి కేఎండి ఫరూక్. కో క్లస్టర్. మహేష్.బూత్ ఇంచార్జ్ ఫయాజ్. రఘు.అశోక్.మాబ్బష. తదితరులు పాల్గొన్నారు

# దైవందిన్నె సి.బి జానకి రామిరెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా "మేధావుల పోరం" కార్యదర్శిగా



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 5** ఎమ్మిగనూరు మండల పరిధిలోని దైవందిన్నె గ్రామానికి చెందిన సి.బి జానకిరామిరెడ్డి ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా "మేధావుల పోరం" కార్యదర్శి గా పార్టీ కేంద్ర కార్యాలయం నియమిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. దైవందిన్నె సి.బి జానకి రామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నా పై నమ్మకం ఉంచి నాకు ఈ భాద్యతను అప్పగించిన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక కి, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ కి, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ కి ప్రత్యకమైన ధన్యవాదాలు తెలిజేస్తున్నాను. ఈ బాధ్యతను శ్రద్ధగా, నిబద్ధతతో నిర్వహిస్తాను అని ఆయన అన్నారు.

# శేషాచలం ఫారెస్ట్ లో 'పుష్ప' సీన్... పోలీసులపై స్మగ్లర్ల దాడి

శేషాచలం అడవుల్లో 'పుష్ప' సినిమా సీన్ కనిపించింది. ఎర్రచందనం స్మగ్లర్లు మరోసారి రెచ్చిపోయారు. అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపైనే ఎదురుదాడికి దిగారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ దాడిలో ఒక స్మగ్లర్ను అరెస్ట్ చేసిన పోలీసులు, సుమారు రూ. 80 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, సుండుపల్లి మండలం కావలిపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను ఒక డంపింగ్ కేంద్రం నుంచి తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని స్మగ్లర్లను పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసులను చూసిన సుమారు 11 మంది స్మగ్లర్లు, కూలీలు వారిపై కత్తులు, గొడ్డళ్లతో దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు.

# సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి సేవలు అభినందనీయం...





**-సీనియర్ జడ్జి శ్రీమతి శ్రీదేవి గారు..**
**నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి పేదవాడికి అండగా ఉండి,వారికి చూపును అందించే ప్రయత్నమే ఈ కార్యక్రమం...**
**-సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు..**
**ప్రారంభమైన ఐక్యత ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు ముఖ్యఅతిథులుగా హాజరైనబి**
**కల్వకుర్తి కోర్టు సీనియర్ జడ్జి శ్రీమతి శ్రీదేవి గారు,బి%డ% ప్రముఖ డా.దామోదర్ రెడ్డి**
**మొదటి రోజు 800 మందికి పైగా శిబిరానికి హాజరు...**
**600 మందికిపైగా కంటి పరీక్షలు,35 మందిపేషెంట్లు కంటి శుక్లాల సర్జరీలకిఎంపిక.300 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణి...**

కల్వకుర్తి జూలై 5 (పల్లె వెలుగు దినపత్రిక): కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని %జఖ=% ఫంక్షన్ హాల్లో...ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు%డ ూూఖ-జ.ూ.ూ% సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి సహకారంతో ఐక్యత ఫౌండేషన్%డ% శంకర నేత్రాలయ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు స్థానిక ప్రముఖ డా.దామోదర్ రెడ్డి గారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా,

సీనియర్ జడ్జి శ్రీమతి శ్రీదేవి గారు శిబిరాన్ని సందర్శించి ఉచిత కంటి వైద్య శిభిరం సేవలను పరిశీలించి,అద్దాల పంపిణి,కంటి సర్జరీలకు సంబంధించిన పలు విషయాలు వైద్యుల బ ృందంతో చర్చించి వారిని అభినందించడం జరిగింది... ఈ సందరరేగా సీనియర్ జడ్జి శ్రీమతి శ్రీదేవి గారు మాట్లాడుతూ... సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి సేవలు అభినందనీయం అని,గత కొన్ని నెలలుగా నేను ఎక్కడ చూసినా సుంకిరెడ్డి గారి సామాజిక సేవలు గమనిస్తున్నానని,వాటికి సంబంధించిన పలు గురించి కూడా నేను తెలుసుకున్నానని,వారికి సమాజం పట్ల,ప్రజలకు ఏదో చెయ్యాలనే సేవా ద ృక్పథానికి అభినందిస్తున్నానని, సుంకిరెడ్డి గారి లాగే ప్రతి ఒక్కరు సమాజం పట్ల ఎంతో కొంత సేవ ద ృక్పథాన్ని అలవర్చుకోవాలని,పేదలకు ఉచిత కంటి సర్జరీలు,అద్దాల పంపిణి వంటి వ్యయంతో కూడుకున్న సేవలను పేద ప్రజలకి అందిస్తున్నందుకు వారిని ఈ సందరరేగా అభినందనలు తెలియజేస్తు,ఒక గొప్ప కార్యక్రమానికి ఆహ్వానించినందుకు క ృతజ్ఞతలు తెలియజేశారు...

**డా.దామోదర్ రెడ్డి గారు మాట్లాడుతూ...** కల్వకుర్తి ప్రాంతంలో ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టి,పేదలకు ఉచితంగా సర్జరీలు చేసి,వారికి అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని వారి గొప్ప సేవలు కల్వకుర్తి ప్రజలకు అందిస్తున్నందుకు ఈ సందరరేగా సుంకిరెడ్డి గారికి అభినందనలు తెలియజేస్తు,గొప్ప కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు క ృతజ్ఞతలు తెలియజేశారు...

సుంకిరెడ్డి గారు మాట్లాడుతూ... పేద ప్రజలు తమ తమ ఆర్థిక ఇబ్బందులు,పలు కారణాల వలన కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని, నియోజకవర్గంలో కంటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రతి పేదవాడికి తన వంతు ప్రయత్నంగా అండగా ఉండటానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టానని,మా కార్యక్రమం ప్రారంభోత్సవానికి విచ్చేసి,తమ విలువైన సమయాన్ని కేటాయించి,పలు సూచనలు అందించిన సీనియర్ జడ్జి శ్రీమతి శ్రీదేవి మేడమ్ గారికి స్థానిక సీనియర్ డా.దామోదర్ రెడ్డి గారికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు... **ఈ కార్యక్రమంలో...** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పవన్ కుమార్ రెడ్డి గారు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీస బాలరాజు,యువజన నాయకులు పర్శపాకుల రమేష్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీ నేత



**ఆయనపై నమ్మకంతోనే రాష్ట్రంలో రూ. 10 లక్షల కోట్లు పెట్టు బడులు వచ్చాయి**
**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**
**పేద వర్గాలను ఆదుకోవడమే ఆయన ప్రధాన లక్ష్యం**
**పాలన బాగుందంటూ జనం కితాబు**
**నాలుగో రోజు ఉత్సాహంగా సుపరిపాలనలో తొలి అడుగు**
**ఎలా ఉన్నారు.. పింఛన్ పెంచి ఇస్తున్నాం కదా. సంతృప్తిగా ఉందా..?**
**ప్రతి ఒక్కరి ఇంటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తున్న అచ్చెన్న**
**వ ర్షం పడుతున్నా తొలి అడుగులో అడుగేసిన జనం**
**తల్లికివందనం మీకు అందిందా. ఎంత మంది పిల్లలున్నా ఇచ్చిన మాటకు నిలబడి మీ ఖాతాల్లో జమ చేశాం. మీరు పిల్లలు సంతోషంగా ఉన్నారా..?**
**ఊళ్లోకి రావాలంటే గతంలో రోడ్డంతా గోతులే. ప్రస్తుతం ఆపరిస్థిలేదు కదా,**
**ధాన్యం డబ్బులు ఇంతకు ముందు నెలలు తరబడి పెండింగ్. ఇప్పుడా పరిస్థితి లేదుగా..?**
**వచ్చే నెలలో 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం.....ప్రారంభం**

కోట బొమ్మాలి చీప్ బ్యూరో జూలై 5 నంది పత్రిక తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సంద రరేగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట శనివారం శ్రీకాకళం జిల్లా కోటబొమ్మాళి మండలం చిన్న బమ్మిడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తెలుగుదేశం శ్రేణులు ఊరూ, వాడా ఇంటి ముంగిట వాలారు. ఏడాది పొడవునా ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అవస రాలున్నాయని ఆరా తీశారు. అవి కూడా చేస్తామంటూ భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం చిన్నబమ్మిడి తెలుగు దేశం నాయకులు ,స్థానికులు ఘనస్వాగతం పలికారు. మంత్రితో సహా మిగతా నేతలు తరలిరావడమే కాకుండా పేదల ఇళ్లకు వెళ్లి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛను పెంచి ఇవ్వడం సంతోషం గా ఉందని, మందులు ఇతరత్రా ఖర్చులకు ఇప్పుడు పరాయి వాళ్లను చేయిచాచి అడగాల్సిన పనిలేదని పలువురు వ ృద్దుల సంత ృప్తి వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వైఫల్యాలను ఒక్కొక్క టిగా తొలగిస్తూ మీరు మెచ్చే విధంగా పాలన చేస్తున్నామా? లేదా అంటూ స్థానికుల నుంచి గౌరవ మంత్రి వర్యులు మంత్రి సమాధానాలు రాబ ట్టారు. ప్రభుత్వపరంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదవర్గాల కోసం ఆర్థిక వెసులుబాటు లేకపోయినా ఎన్నికల్లో



ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని, ఇవికాక రాబోయే నెలరోజుల్లో మరిన్ని పథకాలు మీకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రి తో పాటు నేతలు తమ ఇళ్లకు వచ్చి ఆప్యాయంగా పలకరించడం సంత ృప్తికరంగా ఉందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఏడాదిలో మార్పు చూపించారు. ఇప్పుడు స్వేఛగా ఉన్నాం. పింఛన్ దగ్గర నుంచి తల్లికి వంద నం వరకు అంతా బాగుంది.. . బస్సులో కూడా ఉచిత ప్రయాణం అంటున్నారు.. ఇంతకంటే సంతోషం ఏమీ ఉంటుంది అంటూ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. దీంతో నేతలు ఉబ్బి తబ్బిబయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ నేత అని పేద వర్గాలను ఆదుకోవడమే ఆయన ప్రధాన లక్ష్యంగా పేర్కొంటూ ఏడాదిలో ప్రజలకు చేసిన మేలును ప్రజలకు వివరించేందుకు సుపరిపాలనతో తొలి అడుగు పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోటబొమ్మాళి మండలం చిన్న బమ్మడి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ అయ్యారు.వర్షం పడుతున్నా తొలి అడుగులో అడుగేసిన జనం...కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో సంత ృప్తి చెందుతున్న ప్రజలు గౌరమ మంత్రి కి ప్రజలు అడు గడుగున నీరాజనం పడుతున్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గత ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ... వారి పాలనలో రాష్ట్రం లక్షల కోట్లు అప్పులు పాలైందని ప్రజలకు విరించిన మంత్ర వర్యులు..ప్రజల ఆకాంక్షలకు కూటమి ప్రభుత్వం పట్టం కడుతుందని తెలిపారు. ఏడాది పాలనతో ఇచ్చిన హామీలు అమలు చేశామని. ఏడాదిలొ చేసిన అభివ ృద్ధి వైకాపా నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఆర్థిక నేరగాళ్లు రాష్ట్రంలో ఉండకూడదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని అన్నివిధాలంగా నష్టం కలిగించారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు. భావితరాల భవిష్యత్త్ కోసం నిరంతం శ్రమించే నాయకులు ముంఖ్య మంత్రి చంద్రబాబునాయుడని అన్నారు.



# సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు





**- అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం..**
**- దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాం..**
**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే జీఎస్సార్..**
**- భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..**

భూపాలపల్లి జూలై 05 పల్లె వెలుగు ప్రతినిధి: సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండలోని రైతు వేదిక, చిట్యాలలోని ఎమ్మెల్యే మినీ క్యాంప్ కార్యాలయం, భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల్లో రేగొండ, కొత్తపల్లిగోరి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, గణపురం, భూపాలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలతో పాటు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లోని మొత్తం 191 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.61,10,500/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందరరేగా ఆయా సభల్లో ఎమ్మెల్యే కార్యక్రమాన్నుద్దేశించి మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. మానవతాద ృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రైవేటు, కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరగా నిలుస్తుందన్నారు. బాధితులకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఈ సందరరేగా సూచించారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

**రేగొండ పీఏసీఎస్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలను నాటిన ఎమ్మెల్యే జీఎస్సార్** భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు.పర్యటనలో భాగంగా రేగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) కార్యాలయ ఆవరణలో చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని, మొక్కను నాటి, నీరు పోశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... విరివిరిగా మొక్కలు నాటడం వల్ల స్వఛమైన ఆక్సిజన్ అందుతుందన్నారు. అంతేకాకుండా, విరివిగా వర్షాలు పడి పంటలు కూడా పుష్కలంగా పండుతాయన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు.

**డీసీసీబీ బ్యాంకు ఆవరణలో మొక్కలను నాటిన ఎమ్మెల్యే జీఎస్సార్..** చిట్యాల మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం అనంతరం మండల కేంద్రంలోని నవాబుపేట రోడ్డులో ఉన్న డీసీసీబీ బ్యాంకు ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. అనంతరం నీరు పోశారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ తమ వంతుగా మొక్కలను ఎమ్మెల్యే కోరారు. అనంతరం బ్యాంకు మేనేజర్, ఇతర సిబ్బంది ఎమ్మెల్యేకు మేనేజర్ ఛాంబర్ లో శాలువా కప్పి సన్మానం చేశారు.

# రిజర్వేషన్లు అమలు తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



40 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు జులై 17వ తేదీన రైలు రోకో కార్యక్రమానికి పిలుపు నిచ్చామని తెలిపారు. ఈ రైలు రోకోలో అత్యధిక సంఖ్యలో పాల్గొని.. బీసీ రిజర్వేషన్లు ఉద్యమానికి మద్దతు తెలపాలంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ సందరరేగా ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొనాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌రావుదే బాధ్యత అని కవిత స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా అని గుర్తు చేశారు. అయితే వైరా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.

# ప్రియుడితో మాట్లాడొద్దన్నందుకు పీక పిసికి చంపింది

ప్రియుళ్ల మోజులో పడి.. కట్టుకున్న భర్తల్ని ఇటీవలి కాలంలో కొంత మంది భార్యలు చంపేస్తున్నారు. వాళ్లంతా కిరాయి మూకలతోనో, ప్రియుళ్ల సాయంతోనో భర్తల్ని పరలోకాలకు పంపించారు. ఇవాళ(శనివారం) మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాచుపల్లిలో ఓ భార్య దీనికి భిన్నంగా చేసింది. ఎవరి సాయం తీసుకోకుండా అర్ధరాత్రి స్వయంగా ఆమె చేతులతోనే భర్త పీక పిసికి ప్రాణాలు తీసేసింది. అయితే, ఆ సమయంలో భర్త ఫుల్ గా మద్యం సేవించి ఉండటంతో పెద్దగా ఇబ్బంది పెట్టకుండానే ప్రాణాలొదిలాడు. ఆ తర్వాత తన నటనతో విజ ృంభించింది ఆ మహా ఇల్లాలు. అయ్యెనా దేవుడో అంటూ.. దిక్కులు పెక్కటిల్లేలా ఏడ్వటం మొదలుపెట్టింది. నీకు అప్పుడే నూరేళ్లు నిండిపోయాయా? పతిదేవుడో అంటూ గగ్గోలు పెట్టింది.. ఏం కష్టమొచ్చిందని ప్రాణాలు తీసుకున్నావు మహానుభావా అంటూ సందట్లో సడేమియా చేసి, గుట్టుచప్పుడు కాకుండా మ ృతదేహాన్ని స్వగ్రామం నారాయణపేటకు తీసుకెళ్లి.. అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసింది. ఇంతవరకూ బాగానే నెట్టుకొచ్చింది కానీ ఎక్కడైనా కొంచెం డోసు ఎక్కువైందో ఏమో, మ ృతుడి భార్య ప్రవర్తనపై బంధువులకు కాస్త అనుమానం వచ్చింది. శవాన్ని పరీక్షగా చూడడం మొదలు పెట్టి మొత్తానికి పసిగట్టారు. అంజిలప్ప గొంతుపై ఉన్న మరకలను చూసి భర్త గొంతు నొక్కేసి చంపేసుంటుందని నిర్ధారించుకుని పోలీసుల్ని పిలిచారు. అక్కడికి చేరుకున్న పోలీసులు మ ృతుడి భార్య రాధను ప్రశ్నించారు. ఆమెపై అనుమానంతో మ ృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టంకు తరలించారు. అనంతరం తమదైన శైలిలో విచారించగా.. ఆమె అసలు విషయం చెప్పేసింది.

# కేసముద్రంలో జులై 8న కాంగ్రెస్ భారీ బహిరంగ సభ.







**ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు హాజరు.**
**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.**
**సభా ఏర్పాట్లు పరిశీలించిన ఎంఎల్ఏ మురళీ నాయక్.**
**సభా ప్రాంగణానికి జెన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి గా నామకరణం.**
**విజయవంతం చేయాలని ఎంఎల్ఏ పిలుపు.**

**కేసముద్రం, జులై 05పల్లె వెలుగు):** జులై 8న కేసముద్రం మండల కేంద్రంలో జరగబోయే కాంగ్రెస్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్య మురళీ నాయక్ శనివారం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి తదితర నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ సభ ప్రాంగణానికి జెన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి ప్రాంగణంగా పేరు ప్రకటించారు. కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు జులై 8న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి లు హాజరవుతారని తెలిపారు. కేసముద్రం మండలంతో పాటు మహబూబాబాద్ మండలంలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కేసముద్రం పట్టణాన్ని రెండవ అతిపెద్ద పట్టణంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుడు, మహబూబాబాద్ మాజీ ఎంఎల్ఏ వేం.నరేందర్ రెడ్డి కృషి చేస్తున్నారని, వేం.నరేందర్ రెడ్డి కృషితో 133/11, రెండు 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లు, 50 పడకల ఆసుపత్రి, పట్టణంలో రెండు రోడ్ల విస్తరణ, ఆదర్శ నగర్, ఎర్రగడ్డ కాలనీ, బ్రహ్మంగారి గుడి తండా కాలనీ బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని, ఆ పనులకు ఈనెల 8న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండి, మానుకోట నియోజకవర్గంలో అధిక శాతం ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సభ విజయవంతం చేసి రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. ఈ సభకు నియోజకవర్గ పరిధి నుంచి 15, 20వేల మందికి తగ్గకుండా జన సమీకరణ చేయాలని జిల్లా, మండల, పట్టణ, గ్రామ నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, సొసైటీ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, బానోతు చిన్న వెంకన్న, ఘనపురం అంజయ్య, మార్కెట్ డైరెక్టర్లు, జిల్లా, పట్టణ, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేముల వెంకట్ రెడ్డికి నివాళులర్పించిన నాయకులు.



**కేసముద్రం, జులై 05పల్లె వెలుగు** :కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గతంలో నీటి తిరువా అధ్యక్షులుగా పనిచేసిన వేముల వెంక రెడ్డి దశదిన కర్మకు హాజరైన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం విలేజ్ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బైరు వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సొసకండ్ల సుభాష్ రెడ్డి తదితరులు నివాళులర్పించి, వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వివో ఏ ఉమాదేవి పార్థివ దేహానికి నివాళు లర్పించారు... ఏపిఎం అంబమ్మ



**జూపాడుబంగ్లా జూలై 5 పల్లె వెలుగు** మండల పరిధిలోని మండ్లేము గ్రామమునకు చెందిన మౌనిక గ్రామైక్య సంఘానికి వివో ఏ గా పని చేస్తున్నది. వివో ఏ ఉమాదేవి శనివారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఏపిఎం అంబమ్మ నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో సీసీలు గాంధీ, బి నాగేశ్వరరావు, దన్ సింగ్ నాయక్, అకౌంటెంట్ రమేష్, కరుణాకర్, నాగేశ్వరరావు వివో ఏలు, తదితరులు పార్థివదేహానికి నివాళు లు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

## గ్రామాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం

### ఎంపీడీవో ఫణి రాజకుమారి

**సిద్ధవటం పల్లె వెలుగు జూలై 5** గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గ్రామ ప్రజలకు అవగాహన నిర్వహించారు మండలంలోని భాకరాపేట గ్రామంలో శనివారం ఎంపీడీవో ఫణి రాజకుమారి మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గ్రామం పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని చిరు దుకాణాల వ్యాపారస్తులు ప్లాస్టిక్, వంటి పదార్థాలు డస్ట్ పిన్ లో వేసి గ్రామంలోకి వచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనం, లో వెయ్యాలని ఆమె సూచించారు శివునిపల్లి, మిట్టపల్లి, పేరయ్య గారి పల్లె బాకరాపేట గ్రామాల్లో పరిశుభ్రతను పాటించే విధంగా బ్లీచింగ్ పిచికారీ చేసి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించామని ఎంపీడీవో ఫణి రాజకుమారి తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ పంచాయతీ సెక్రెటరీ సంధ్య, హరిత రాయబారులు పాల్గొన్నారు

## ఎండిన కుందూనది... నీటికోసం రైతుల ఎదురుచూపు

### శ్రీశైలం జలాశయంలో 870 అడుగులకు చేరిన నీటి మట్టమ్

### అయినా తెరచుకొని పోతిరెడ్డి పాడు గేట్లు



**బనగానపల్లె జులై 5 పల్లె వెలుగు** కుందూనది నీరులేక ఎండిపోయింది. దింతో రైతులు నారుమాళ్ళు పొసేందుకు నీటికోసం ఎదురుచూస్తున్నారు ప్రస్తుతం శ్రీశైలం జలాశయం లో పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తే నీరు వచ్చినప్పటికి గేట్లు మాత్రం ఎత్తడంలేదు. ఈ ఏడాది జూన్ నెలనుండే మహారాష్ట్ర, కరా?టక రాష్టాల్లో వర్షాలు కురియడంతో పైనున్న ఆల్మట్టి, నారాయణపూర్,జూరాల ప్రాజెక్టు లు నిండాయి. దింతో పైనినుండి వస్తున్న వరదను కిందికి వదలు తున్నారు. దింతో శ్రీశైలం జలాశయం ప్రాజెక్ట్ జులై మొదట్లోనే నిండుకుండల మారింది. శ్రీశైలం జలాశయంలో నీరు ఉన్నప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులకు నీరు విడుదల చేయడం లేదని రైతులు వాపోతున్నారు.నారుమళ్లు వేసే సమయంలో నీరు వదలాలి అని రైతులు కోరుతున్నారు.

## విద్యుత్ షాక్ తో దున్నపోతు మృతి



**అమరాపురం పల్లె వెలుగు జులై 05:** మండల పరిధిలోని కెంకెర గ్రామం ఎస్సీ కాలనీ నందు విద్యుత్ షాక్ తో దున్నపోతు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు విద్యుత్ స్తంభం నుండి నేలకు ఉన్న స్టే (బిగి) వైరు కు దున్నపోతు కొమ్మును ఆనుంచి విద్యుత్ షాకుకు గురి అయి ఉంటుందని స్థానికులు తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ ఓ మూగ జీవి విద్యుత్ షాక్కు గురైంది. మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానికులు మనిషి ప్రాణాలు విద్యుత్ శాక్ కు గురి అయి ఉంటే ఓ పెద్ద ప్రణాపాయం జరిగి ఉండేదన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల పై విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు ఇలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టి వన్య ముగ, మానవ ప్రాణాలు కాపాడాలని స్థానికులు తెలిపారు.

## టిడిపి కె ఎస్ ఎస్ ఎంపిక సమావేశం



**ఒంటిమిట్టపల్లె వెలుగు జూలై 5** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీలో కుటుంబ సాధికార సారథుల పేరట కొత్త వ్యవస్థకు శ్రీకారం చుట్టిందని రాజంపేట నియోజకవర్గం రెగ్యులర్ అబ్జర్వర్ చిట్టిబాబు అన్నారు. మండల కేంద్రమైన ఒంటిమిట్ట మయూర గార్డెన్స్ నందు శనివారం ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అందరికీ సమన్యాయం ఉంటుందని, ఒకరు పెద్ద ఒకరు చిన్న కాదని అన్నారు. సమన్వయంగా వ్యవహరించి సమావేశాన్ని విజయవంతం చేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతి 25 కుటుంబాలకు ఈ సాధికార సారథులు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తారన్నారు. ఇకపై పార్టీలో ఉన్న సెక్షన్ ఇన్చార్జి అందరినీ కుటుంబ సాధికార సారదులుగా పిలుస్తారని తెలిపారు. సాధికార సారదులుగా మహిళలకు సమ ప్రాధాన్యం ఇస్తామని అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించాలన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించేలా ఈ సారథులు పని చేస్తారని అన్నారు. పార్టీలో ఉన్న సెక్షను ఇన్చార్జులు అందరినీ కుటుంబ సాధికార సారదులుగా పిలుస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకే ఈ విభాగం పని చేస్తుందని పేర్కొన్నారు. 25 వేల ఓట్లకు ఓ క్లస్టర్ గా తీసుకుంటామని, 5వేల ఓట్లకు ఒక యూనిట్ గా నిర?యిస్తామని తెలిపారు. 50 నుంచి 100 ఓట్ల కోసం ఓ కుటుంబ సాధికార సారధిగా నియమించే ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఒంటిమిట్ట మండలంలోని టిడిపి నేతలు అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి కేసీసీలో ప్రాధాన్యత లభించడం జరుగుతుందని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు అన్నారు. సమావేశానికి హాజరైన తెలుగు తమ్ముళ్లు అడిగిన ప్రశ్నలకు అబ్జర్వర్ చిట్టిబాబు కూలంకుషంగా ప్రతి విషయాన్ని వివరించారు. సమావేశానికి హాజరైన తెలుగు తమ్ముళ్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, మండల అబ్జర్వర్ ఈశ్వరప్ప, టిడిపి మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి యూనిటీ ఇన్చార్జ్ కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి, బొడ్డే రమణ ఒంటిమిట్ట మండల పరిధిలోని టిడిపి నేతలు పాల్గొన్నారు.

## 33 కెవి విద్యుత్తు లైన్ ఏర్పాటును మార్చండి



**అమరాపురం పల్లె వెలుగు జులై 05:** ఆదర్శ పాఠశాల సమీపంలో ఉన్న 133 కెవి విద్యుత్ స్టేషన్ నుండి వలస 33 కెవి సబ్ స్టేషన్ వరకు కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రత్యమ్నయ విద్యుత్తు లైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు అయినాయి. అయితే ఇందిరమ్మ కాలనీలోని సిరా రోడ్డు ఇండ్ల మధ్యలోనే 33 కెవి లైన్ ఏర్పాటుకు సంబంధిత కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు. ప్రస్తుతం సిరా అమరాపురం ప్రధాన రహదారి గుండా తహసిల్దార్ కార్యాలయం వరకు రోడ్డు ప్రక్కనే 33 కెవి విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేయడానికి అక్కడక్కడ విద్యుత్ సంపాదన వేయడం జరిగింది. భవిష్యత్తులో ప్రస్తుతమున్న డబల్ రోడ్డును ఫోర్ లైన్ రోడ్డుగా మార్చే అవకాశాలు ఉన్నందున విద్యుత్తు అధికారులు తక్షణం ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యామ్నాయ మార్గం ద్వారా విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేయాలని యువకులు పేర్కొన్నారు. అధికారులు పరిశీలించేవరకు పనులను నిలిపివేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యుత్తు ఏఈ సిద్దేశ్వర మాట్లాడుతూ వలస సబ్ స్టేషన్ కు ఏర్పాటు చేస్తున్న 33 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటును ఇందిరమ్మ కాలనీ వద్ద వచ్చి పరిశీలిస్తామని తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి: డాక్టర్ భార్గవ్

**అమరాపురం పల్లె వెలుగు జూలై 05:** మండల పరిధిలోని హేమావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు స్థానిక బిసి బాలుర వసతిగృహం నందు శనివారం డాక్టర్ భార్గవ్ విద్యార్థినీ విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వారు మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువ అయ్యే అవకాశాలు ఉన్నాయని అలానే ఇంటి నివాసాల చుట్టూ పరిశుభ్రతను అలవర్చుకొని, ఎప్పటికప్పుడు బీచింగ్ పౌడర్ మరియు పొగ వేసుకుంటూ దోమల నివారణ చేపట్టాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ప్రథమ చికిత్స కిట్స్ పెట్టెను ను బిసి హాస్టల్ నందు ఏర్పాటు చేసినట్లు వార్డెన్ వెంకటరమణ తెలిపారు. విద్యార్థులు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకుని భోజనం చేయాలని, ప్రతిరోజు స్నానం చేసి ఉతికిన బట్టలు వేసుకుంటూ పరిశుభ్రత పాటించాలని వారు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి స్వాతి, సూపర్వైజర్ ఈశ్వరమ్మ, ఆశా గీతమ్మ, హాస్టల్ అటెండర్ దాసప్ప పాల్గొన్నారు.



## వైసిపి నాయకుడు మృతి మాజీ ఎమ్మెల్యే నివాళి



**శిరివెళ్ల : పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి పుల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బీజేంద్ర రెడ్డి శనివారం నివాళులు అర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శిరివెళ్ల మండల కన్వీనర్ ఇందూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే గంగుల వెంట వెళ్లి పుల్లారెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు గంగుల కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ఓదార్చారు.

## అహోబిలం లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్ సతీమణి లక్ష్మీ లావణ్య..

**- స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది : లక్ష్మీ లావణ్య**



**ఆళ్లగడ్డ, ప్రతినిధి జులై 5పల్లె వెలుగు** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మి నరసింహ స్వామివారిని శనివారం తెలంగాణ రాష్ట్ర హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లక్ష్మీ లావణ్య దర్శించుకున్నారు. ఆమెకు కర్నూల్ ఉమ్మడి జిల్లా మాజీ టిడిపి ఉప అధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు స్వాగతం పలికారు. ఆలయంలో ఆమె పూజలు చేసి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అహోబిలం లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శిం చుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై అధికారులు చర్యలు తీసుకోవాలి.

### బిజెపి ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరికిపండ్ల అశోక్.



**కేసముద్రం, జులై 05పల్లె వెలుగు):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఉచిత ఇసుక లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరికిపండ్ల అశోక్ కోరారు. శనివారం కేసముద్రం మండలంలో పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ కేసముద్రం మండలంలోని కాట్రపల్లి, అర్పణపల్లి, ఉప్పరపల్లి గ్రామాల గుండా ప్రవహించే వట్టి వాగు నుండి అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని, కొంతమంది వ్యక్తులు రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా జెసిబీలతో ఇసుకను బయటకు తీస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కో ట్రిప్పుకు ఐదు వేల నుంచి ఆరు వేల వరకు విక్రయిస్తున్నారని తెలిపారు. ఒకపక్క ప్రభుత్వం ఇసుకను ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశాలున్నా మరోపక్క ఇసుక బకాసురులు ఇసుకను తోడేస్తూ ఇందిరమ్మ ఇండ్లకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.

## 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.



**కేసముద్రం, జులై 05పల్లె వెలుగు** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పూలే సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐసిటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని, కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల తొమ్మిదిన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కావటి నర్సయ్య, గౌడిశాల వెంకన్న తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు నీరుటి జలంధర్, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి మర్రిపల్లి మొగిలి, సోమారపు ఎల్లయ్య, జాటోత్ మంగీలాల్, ధరావత్ శ్రీను, యాకయ్య, జాటోతు బిచ్చ నాయక్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలి.



**కేసముద్రం, జులై 05పల్లె వెలుగు):** కేసముద్రం మండలం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో శనివారం రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ సమావేశం అధ్యక్షులు అజ్మీర రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఈనెల 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ఉన్నందున కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వము 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని, కార్మికులు కొట్లాడి సాధించుకున్న చట్టాలను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడానికి చట్టాలను మార్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం జరుగుచున్న విధానమును మార్చుకోవడానికే సమ్మె అని తెలిపారు. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడాన్ని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం ఏర్పాటు చేయకపోవడాన్ని నిరసిస్తూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాసు సాయి యాదవ్, కార్యదర్శి బానోతు యాకూబ్, కోశాధికారి కొడాలి సాగర్, మాజీ అధ్యక్షులు బండి సంతోష్ తో పాటు కంచ రాములు, కె.నరేష్, శ్రావణ్, గణేష్, ఎండి అమీర్, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

ఆదివారం 06-07-2025

# ఆసరా పెన్షన్ లో 16 రూ,లు పోస్ట్ ఆఫీస్ వారు స్వాహా..

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జులై 5 : ములుగు జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న ఆసరా పెన్షన్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రతి నెలా రూ. 2016 లు, శారీరక, మానసిక వైకల్యం కలిగిన వారికి రూ. 3016 లు పంపిణీ చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా క్రమం తప్పకుండా పోస్టాఫీసుల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది. వీటిని సక్రమంగా లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన పోస్టల్ సిబ్బంది ఆసరా పెన్షన్లలో తమ వాటాను కట్ చేసుకుని అనధికారిక కోత విధిస్తున్నారు. అడ్డగోలుగా దోచేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రూ. 2016 ల పెన్షన్ డబ్బుల్లో కొందరు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పైన ఉన్న రూ. 16లు చిల్లర లేవనే కారణంతో కొందరు నొక్కేస్తుంటే మరికొందరు ఆసరా పెన్షన్లలో రూ. 16 లు తమ కోసమే నన్న హక్కుతో నొక్కేస్తున్నారు. ఆసరా పెన్షన్ దారులు పోస్టల్ సిబ్బంది చేస్తున్న దోపిడీని ప్రశ్నిస్తే మరుసటి నెల నుండి లబ్దిదారులకు ఇబ్బందులతో చుక్కలు చూపిస్తున్నారు. పెన్షన్ ఇచ్చేటపుడు వేలి ముద్రలు రావడం లేదని, డబ్బులు అయిపోయాయని, ఈరోజుకింతే మాత్రమే పంపిణీ చేస్తున్నామని సాకులు చూపుతూ ఇబ్బందులు పెడుతున్నారు. దీంతో అనవసరంగా పోస్టల్ సిబ్బందితో తంటాలెదుర్కోవడం ఎందుకనే ఉద్దేశంతో వారు ఇచ్చినంతే తీసుకుని సరిపెట్టుకుంటున్నామని కొందరు లబ్దిదారులు చెబుతున్నారు. పేరుకు రూ. 16 లు చిన్న మొత్తమే అయినప్పటికీ ప్రతినెలా జిల్లా వ్యాప్తంగా దాదాపు కొన్ని లక్షల పైచిలుకు పైనే నొక్కేస్తున్నారని అనధికారిక లెక్కల అంచనా. కొన్ని సంవత్సరాల కాలంగా ఈ ఆసరా పెన్షన్లు కోత కొనసాగుతోంది.. జిల్లాలో ఆసరా పెన్షన్లలో పోస్టల్ సిబ్బంది విధిస్తున్న అనధికారిక కోత కొత్తగా విధించడం లేదని, కొన్ని సంవత్సరాల కాలంగా ఈ కోతల కార్యక్రమం కొనసాగుతోందని ఆసరా పింఛన్ దారులు అంటున్నారు. తమకు పోస్టల్ సిబ్బందికి ఎదురు చెప్పే ధైర్యం లేదని కొందరు వృద్ధ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఏదో కొర్రీలు పెట్టి పెన్షన్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుంటే ప్రతినెలా అవసరమైన మందులు కొనడానికి కూడా డబ్బులు ఉండకుండా ఇబ్బందులు పడుతున్నామని వారంటున్నారు. పెన్షన్లు ఇవ్వడం ఆపేస్తే ఆ నెలలో లేనిపోని ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని అందుకే నోరు నొక్కేసుకుని ఇచ్చినంత తీసుకుంటున్నామని వృద్ధులు, వితంతు, ఒంటరి మహిళలు చెబుతున్నారు. మాకు కూడా అలవాటైపోయిందని, మొదట్లో కొంచెం బాధేసేదని, కోపం కూడా వచ్చేదన్నారు. కానీ,



ఇప్పుడు పోతే పోనీలే రూ. 16 లే కదా అని సరిపెట్టుకుంటున్నామని లబ్దిదారులు చెపుతుండటం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వము 2016 రూపాయలు పంపుతుందా లేదా పంపిస్తే పోస్ట్ ఆఫీస్ వారు ఎందుకు రూ 2000 పంపిణీ చేస్తున్నారు. పోస్ట్ ఆఫీస్ వారు ప్రతి లబ్ధిదారుల దగ్గర 16 రూపాయలు నొక్కేస్తుంటే ఎలా? ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు మేల్కొని లబ్ధిదారులు న్యాయం చేయగలరని కోరుచున్నారు.

## రోడ్డు ప్రమాదాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన





ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 5, పల్లె వెలుగు కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో ప్రతి శనివారం రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం లో భాగంగా ఆళ్లగడ్డ డీఎస్పీ కే. ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలో శనివారం రోడ్డు భద్రత అలాగే ట్రాఫిక్ అవగాహన సమావేశం, కార్యక్రమాలు నిర్వహించారు. ఆళ్లగడ్డ పట్టణం లోని ప్రజ్ఞ కళాశాలలో పట్టణ సీఐ యుగంధర్ విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రత అలాగే ట్రాఫిక్ నియమ నిబంధనల పై అవగాహన కల్పించారు. అలాగే ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై వర ప్రసాద్ హైవేపై ప్రయాణికులకు హెల్మెట్ ధరించడంపై అలాగే రోడ్ సేఫ్టీ జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సిరివెళ్ళ సీఐ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పిరయ్య లు హైవేపై వాహనదారులకు హెల్మెట్ అవసరం, ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగా హన కల్పించారు. ఈ సందరరేగా వారు ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మోటార్ వెహికల్స్ చట్టం, అలాగే ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రత్యేకంగా అధిక ప్రయాణికులతో ఆటోలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించ్చారు.

## సి ఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు వరం
## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



ఆళ్లగడ్డ చీఫ్ బ్యూరో జులై 5, పల్లె వెలుగు సీఎం రిలీఫ్ ఫండ్ బాదితులకు వరం లాంటిదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. శనివారం తమ కర్యాలయం లో బాధితులకు సి ఎం సహాయక నిధి కింద నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన లక్ష రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు పంపిని చెశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, సీఎం నారా చంద్రబాబు నాయుడు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈనెల 10న జిల్లావ్యాప్తంగా 'మెగా పేరెంట్స్ మీట్



### జిల్లాలోని 2,368 పాఠశాలల్లోనూ, మరియు 140 జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ మీట్ నిర్వహణ ఏర్పాట్లు కార్యక్రమంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలి- ప్రెస్ మీట్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరుచీఫ్ బ్యూరో, జులై, 5 :పల్లె వెలుగు ఈనెల 10వ తేదీన ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న 'మెగా పేరెంట్స్ మీట్' ను సమాజంలోని అన్ని వర్గాలవారు భాగస్వాములై విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టర్లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం సాయంత్రం 'మెగా పేరెంట్స్ మీట్' నిర్వహణ ఏర్పాట్లను పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ తెలియజేసారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సమూల సంస్కరణలలో భాగంగా మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్(పి టి ఎం) నిర్వహణకు శ్రీకారం చుట్టిందని, జూలై 10 న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటుఎయిడెడ్, ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్, జూనియర్ కళాశాలలో మెగా పిటిఎం 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల విద్యా పురోగతి కోసం ప్రజల భాగస్వామ్యం ముఖ్యంగా తల్లితండ్రుల పాత్ర మెగా పిటిఎంలో కీలకమన్నారు. మెగా పిటిఎం ద్వారా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాలల మద్య బంధాన్ని బలోపేతం చేయడానికి వేదికగా పనిచేస్తోందని, విద్యా పురోగతి, ప్రవర్తన సామజిక సమస్యల గురించి అవగాహన చేసుకోవడానికి మెగా పిటిఎం దోహద పడుతుందన్నారు. జిల్లాలో 1810 ప్రభుత్వ, 558 ప్రైవేట్ పాఠశాలలు మొత్తం 2,368 పాఠశాలల్లోనూ, మరియు 140 జూనియర్ కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, . 2,368 స్కూల్స్ లో నీ 2,90,545 మంది విద్యార్థులు మరియు 140 జూనియర్ కళాశాలల్లోని 35,920 మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. 'మెగా పేరెంట్స్ మీట్' లో ముందుగా విద్యార్థులతో రూపొందించబడిన ఇన్విటేషన్ తో అతిథులను ఆహ్వానించడం జరుగుతుందన్నారు. అనంతరం తల్లితండ్రులు, పిల్లలు, ఉపాధ్యాయులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, పిల్లలతో అమ్మ పేరుతో మొక్క నాటడం కార్యక్రమం ద్వారా లక్షా 64 వేల 170 మొక్కలను నాటించడం జరుగుతుందని, వీటిని మూడు నెలల పాటు ఆయా విద్యార్థులు పరిరక్షించడం జరుగుతుందన్నారు. మొక్కలు నాటిన విద్యార్థులకు గ్రీన్ పాస్పోర్ట్ అందించడం జరుగుతుందన్నారు. ఫోటో బూత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, వాటిలో తల్లితండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఫోటో సెషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మ ప్రాముఖ్యతను గొప్పతనాన్ని తెలియజేయటానికి ఏర్పాటు చేసిన తల్లికి వందన కార్యక్రమం ద్వారా విద్యార్థులు వారి తల్లుల పాదాలకు పువ్వులను సమర్పించి నమస్కారం చేసే కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. భోజనానంతరం ఉపాధ్యాయులతో తల్లితండ్రులు విద్యార్థుల విద్యా ప్రగతి, సామజిక ప్రవర్తన, తదితర అంశాలపై చర్చిస్తారన్నారు. ఆసక్తిగల విద్యార్థులు మొక్కలు సరఫరా చేయడానికి నమోదు చేసుకోవడానికి ' ఎల్ఈఏపీ యాప్' అందుబాటులో మానసిక ఆరోగ్యం,సైబర్ క్రైమ్ పై అవగాహన, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు, పిల్లల పురోగతిపై ఇంటరాక్టివ్ సెషన్లు ఉంటాయన్నారు. జిల్లలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మెగా పేరెంట్స్ మీట్' ని అన్ని వర్గాల వారు విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. బడిబయట పిల్లలను బడిలో చేర్పించేందుకు రానున్న 15 రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకోసం గ్రామ,మండల, జిల్లా స్థాయిలలో కమిటీలను ఏర్పాటుచేయడం జరిగిందని, గ్రామ, మండల స్థాయిలలో విద్యా శాఖ, రెవిన్యూ, ఎంపిడిఓ లకు బాధ్యత అప్పగించడం జరిగిందన్నారు. గత సంవత్సరం అంగన్వాడీ కేంద్రాల నుండి 5 సంవత్సరాల వయస్సు నిండిన పిల్లలు ఏ ఏ పాఠశాలలో ప్రవేశం పొందారో తెలుసుకుని, ఇంకా ప్రవేశం పొందని వారి వివరాలు తీసుకుని, వారిని కూడా పాఠశాలకు పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో టాయిలెట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాలకార్మికులు , వీధి బాలలను గుర్తించి వారిని కూడా వారి వయస్సును అనుసరించి ఆయా తరగతులలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు. ఈ సమావేశంలో ఆర్ఐ ఓ యోహాన్, సమగ్ర శిక్షా అభియాన్, విద్యా శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ )
## మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ



ఏలూరుచీఫ్ బ్యూరో, జూలై 5: పల్లె వెలుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్) సేవలను సోమవారం 7.7.2025 మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో జూలై 7వ తేదీ సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## ములుగు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద డివైఎఫ్ఐ నాయకుల నిరసన

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్





ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూలై 5 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని రాష్ట్ర సచివాలయం ను ముట్టడించించిన డి వై ఎఫ్ ఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు (డివైఎఫ్ఐ) భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన తెలియజేయడం జరిగినది. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి వచ్చే ముందు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే యువకులను అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సమంజసం కాదని అదేవిధంగా అన్ని ప్రభుత్వ రంగాలలో ఉన్నటువంటి ఖాళీలను జూన్ రెండు లోపు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి డిసెంబర్ 31 లోగా ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 4000 ఇస్తామని చెప్పి ఇప్పుడు యువతకు ఇచ్చిన హామీల తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి భవిష్యత్తులో యువత కచ్చితంగా బుద్ధి చెప్తారని ఆయన అన్నారు ప్రశ్నించే గొంతుకలను నొక్కడం సరికాదని ప్రశ్నించడం లేకపోతే అభివృద్ధి అనేది ఆగుతుందని ఇది తెలియకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చింతరాజు, మండల కమిటీ సభ్యులు కోడెపాక చంటి, బల్గూరి హరీష్, మందపల్లి భరత్, రాజు, కన్ని తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ సుంకాల ఎఫెక్ట్.. రాహుల్ గాంధీకి పీయూష్ గోయల్ కౌంటర్

అమెరికా విధించనున్న సుంకాల గడువు సమీపిస్తున్న వేళ ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ప్రధాని మోదీ ఈ విషయంపై మౌనంగా ఉన్నారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన విమర్శలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తీవ్రంగా స్పందించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు జాతీయ ప్రయోజనాలను పక్కన పెట్టి ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. శనివారం పీయూష్ గోయల్ మాట్లాడుతూ "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే అత్యంత ముఖ్యం. బలహీనంగా ఉన్న దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని కృషి చేస్తున్నారు.

# ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

### బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూలై 5 : గోవిందరావుపేట మండలం,చల్వాయి గ్రామానికి చెందిన చుక్క రమేష్ ది ప్రభుత్వ హత్యేనని అన్నారు. చల్వాయి సమాచారం గ్రూప్ లో గత 2 నెలల నుండి ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు రాలేదని అడుగగా కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఫోన్ చేసి భయపెట్టడం,వేధించడం ద్వారానే మనస్తాపంతో మరణించాడు.. ఉదయాన్నే అతడు చనిపోయిన సమాచారాన్ని పోలీస్ లు తెలుసుకొని ఎంక్వైరీ చేయగా. కాంగ్రెస్ బడా నాయకులు అధికార దాహం లో ఉండి సామాన్య ప్రజలను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు... అలాగే అప్రకటిత ఎమర్జెన్సీ ప్రకటించడం విడ్డూరం అని అన్నారు. కాంగ్రెస్ తో పాటు %దీ=హా,ఎయిజూ% పార్టీలు కూడా రమేష్ చావుకు కారణం అని రాజశేఖర్ వర్మ అన్నారు.. ఇన్నిరోజు మాట్లాడని పార్టీలు రమేష్ మరణించాక వారి రాజకీయ లబ్ధికోసం మాట్లాడుతున్నారని అన్నారు. వారికి %దీ=హా,దీబ్రీ% పార్టీలకు నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే అర్హులకు ఇండ్లు రాలేదని ఎందుకు ఉద్యమాలు చేయలేదో సమాధానము చెప్పాలని అన్నారు.. అప్పుడే పేదల గురించి మాట్లాడితే ఈ రోజు రమేష్ చనిపోకపోయేవాడు కాదు అని వాటికి %దీ=హా%,బీజేపీ కూడా కారణమే అని రాజశేఖర్ వర్మ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తుంది. చనిపోయిన రమేష్ కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేసి ఆ యొక్క కుటుంబానికి పక్కా ఇల్లు కట్టించి న్యాయం చేయాలని కోరారు. లేని యేడల మీరు 7 వ తారికున చేసే కార్యక్రమాన్ని అడ్డుకొని తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. అసలైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ(%దీస్రా%)జిల్లా ఇంచార్జి మైస సతీశ్,జిల్లా ఉపాధ్యక్షులు యాసం సిద్దార్థపూలే,,జిల్లా కార్యదర్శి కలువల నరేష్,పుల్యాల కృష?,,బహుజన కళాకారుడు పోరిక శ్యామలా నాయక్,జిల్లా నాయకులు సమ్మయ్య,అర్జున్ పాల్గొన్నారు...



## వినూత్న అగ్రిటెక్ వారి నాణ్యత మైన ఉత్పత్తులు భూమికి బలం రైతుకు లాభం

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 5 పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, ఎమ్మిగనూరు మండలంలోని ఎర్రకోట, కడిమెట్ల గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ్33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %హూవీ% లింగన్న, %యూ% శేఖర్ %ఖ% కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com